ONE click
ePaper
www.shanmukhavelugu.com


RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 262
మంగళవారం 06 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



బోగస్ ఫారం-7 సమర్పిస్తే కఠిన చర్యలు తీసుకోండి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 05)

ఓట్లను తొలగించేందుకు బోగస్ ఫారం -7 పత్రాలు సమర్పిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ముందే ప్రింట్ చేసిన ఫారం- 7లు భారీగా సమర్పిస్తున్నట్లు సమాచారం అందుతోందని సీఈవో తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇస్తే చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనర్హులకు ఓటు ఉన్నట్లయితే అభ్యంతరం వ్యక్తం చేస్తూ ▶2లో



ఎవి ఇంటర్న్‌షిప్‌లతో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి: లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 05)

అమరావతి: ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. 2029నాటికి అన్ని పాఠశాలలను 4-స్టార్ స్థాయికి తీసుకెళ్లాలని చెప్పారు. కనీసం వెయ్యి స్కూళ్లను 5-స్టార్ స్థాయిలో అభివృద్ధి చేయాలన్నారు. ఈ ఏడాది జీరో స్టార్ పాఠశాలలను వన్ స్టార్‌కు అప్‌గ్రేడ్ చేయాలని, ఏడాదిలోగా వన్ స్టార్ పాఠశాలలను 2 స్టార్‌కు చేర్చాలని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై మంత్రి లోకేశ్ సోమవారం సమీక్ష నిర్వహించారు. "ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ▶2లో

రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి

రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదని, అభివృద్ధి అని పవన్ కల్యాణ్ వ్యాఖ్య

ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో అమరజీవి జలధార పథకానికి శ్రీకారం

గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులను నిర్వీర్యం చేసిందని తీవ్ర విమర్శ

పులివెందుల, అరకులోనూ వివక్ష లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడి

ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు, ప్రజాభివృద్ధి ప్రభుత్వమని స్పష్టీకరణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 05)

"యుద్ధం వచ్చినప్పుడు, హద్దులు దాటినప్పుడు నా గొంతు ఎలా ఉంటుందో మీకు తెలుసు. కానీ ఇది శాంతి సమయం. ప్రజలకు అభివృద్ధి చేయాల్సిన సమయం. అందుకే రాయలసీమ పౌరుషానికి తగిన స్పీచ్ మాట్లాడట్లేదు. రాయలసీమ అభివృద్ధికి అవసరమైన విధంగా మాట్లాడుతున్నా. గొడవలు, కొట్లాటలు, గొడ్డలి పోట్లు కాకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం" అంటూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాయలసీమ పౌరుషాన్ని ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గొడవలకు, పౌరుషానికి ప్రతీకగా నిలిచిన ఈ నేల రూపురేఖలను అభివృద్ధి పథంలో మార్చాలని ఆయన పిలుపునిచ్చారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.30,156 కోట్ల విలువైన 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవన్ కల్యాణ్ తనదైన శైలిలో ప్రసంగించారు. ▶2లో

గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 05)

గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసి జలహారతి ఇచ్చే బాధ్యత తమదని ఏపీ సీఎం చంద్రబాబు (జష్ట్రుఅఎతీుఎఖఎబ) అన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తిచేస్తామని.. ప్రధాని మోదీతో ఆ ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో 'జల జీవన్ మిషన్ 2.0- అమరజీవి జలధార' పథకానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర



అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మాట్లాడారు.

గోదావరి-కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ఉండదు

"గోదావరి-కావేరి నదుల అనుసంధానం నా కోరిక. కరవు పరిస్థితుల్లో 200 టీఎంసీలు సముద్రంలోకి పోయాయి. గోదావరి-కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ▶2లో

అవంతి పొలిటికల్ గ్యాప్...జనసేన పిలుస్తాందా ?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 05)

భీమిలీ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ మాజీ నాయకుడు అవంతి శ్రీనివాస్ రాజకీయ భవిష్యత్తు మీద మరో మారు చర్చ సాగుతోంది. ఆయన వైసీపీకి రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకుని రెండేళ్ళు కావస్తోంది. దాంతో ఆయన ఇపుడు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు అని అంటున్నారు. అవంతి శ్రీనివాస్ కి తన మొత్తం రెండు దశాబ్దాల కెరీర్ లో చూసుకుంటే ఇంత గ్యాప్ ఎపుడూ ఏర్పడలేదు. ఆయన అనూహ్యంగా ప్రజా రాజ్యం నుంచి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి 2009లో తొలిసారి భీమిలీ ఎమ్మెల్యే అయిపోయారు. ఇక 2014 నాటికి టీడీపీ నుంచి అనకాపల్లి ఎంపీగా గెలిచి అయిదేళ్ల పాటు ఢిల్లీ రాజకీయాల్లో గడిపారు. 2019 నాటికి వైసీపీలో చేరి మళ్లీ భీమిలీ నుంచి రెండవసారి గెలిచి ఏకంగా జగన్ కేబినెట్ లో మంత్రి అయ్యారు. అలా మూడేళ్ల పాటు ఆ హోదాలో ఉన్నారు.

ఓటమి తరువాతనే :అయితే 2024 ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ పడిన అవంతి గంటా శ్రీనివాసరావు చేతిలో ఓటమి పాలు అయ్యారు. నాటి నుంచే ఆయనకు రాజకీయ కష్టాలు వచ్చాయి. వైసీపీలో తొలి ఆరు నెలలు సైలెంట్ గా ఉన్న ఆయన 2024 డిసెంబర్ లో ఆ పార్టీ నుంచి తప్పుకున్నారు. కేవలం వ్యక్తిగత కారణాలతో అని చెప్పి పార్టీకి గుడ్ బై కొట్టేశారు. ▶2లో

వాళ్లంతా పాక్ వైపు ఉంటే.. రష్యా భారత్ వెన్నంటే ఉంది - జైశంకర్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,అక్టోబర్ 05)

భారత్‌కు రష్యా పలు సందర్భాల్లో అండగా నిలిచిందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్ గుర్తుచేశారు. చరిత్ర మంచి దైనా.. చెడుదైనా.. ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. దిల్లీలో జరిగిన 62వ మ్యూనిక్ భద్రతా సదస్సులో ఆయన ▶2లో



జగన్ ఇమేజ్ ఓకే....లీడర్లు మాత్రం ?

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 05)

ఏ రాజకీయ పార్టీకి అయినా సంస్థాగత బలం అతి ముఖ్యం. అది ఎలా వస్తుంది అంటే క్షేత్ర స్థాయిలో నిలబడి పనిచేసే నాయకులు. అలాగే పార్టీకి అతి ముఖ్యం కార్యకర్తలు. అలా అంచెలంచెలుగా పార్టీ నిర్మాణం ఉండాలి. టాప్ టూ బాటమ్ వరకూ విధానాలు నిర్ణయాలు అన్నీ కూడా సరిగ్గా అమలు కావాలంటే నాయకుల పాత్ర ముఖ్యం. ఒక విధంగా క్యాడర్ కి అధినాయకుడికి మధ్యన నాయకులు కీలకంగా వారధిగా ఉంటారు. ఇదంతా గొలుసుకట్టు బంధంగా అందంగా ఉండాలి. ఇందులో ఏ గొలుసు తెగినా లేక గ్యాప్ పెరిగినా కూడా ఇబ్బంది అవుతుంది. వైసీపీ విషయానికి వస్తే ఆ పార్టీకి అధినేతగా జగన్ కి అపారమైన జనాదరణ ఉంది. అదే సమయంలో ఆయన అభిమానులు వైఎస్సార్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన వారు ఇలా వీరంతా వైసీపీకి కార్యకర్తలుగా బలంగా ఉన్నారు.

నాయకులు విషయంలోనే :అయితే కార్యకర్తలు విశేషంగా ఉన్నారు. కానీ అధినాయకుడికీ వారికీ మధ్య అనుసంధానంగా నాయకులు కూడా అవసరం. వైసీపీలో చూస్తే కార్యకర్తల బలం చాలు అన్న విధానం అమలు అవుతోంది అంటున్నారు. నాయకులు ఎవరైనా సరే కాదు అనుకుంటే తేలికగా పదిలేస్తున్నారు. ఒక నాయకుడు ఎమ్మెల్యే స్థాయికి ఎదిగి అయిదేళ్ళ పాటు ప్రజలలో ఉంటూ పనిచేస్తారు. ఆ విధంగా ఆయన నియోజకవర్గం మొత్తం ప్రభావితం చేయగలుగుతాడు. అలాంటి నాయకుడు పార్టీని వీడినపుడు ఆయన వెంట ▶2లో



కాంగ్రెస్‌ది నకిలీ వార్తల రాజకీయం.. అబద్ధాల ప్రచారంతోనే ఆ పార్టీ పతనం: ఎంపీ కలిశెట్టి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 05)

నకిలీ వార్తలను సృష్టించి వాటి ఆధారంగా సమాజంలో గందరగోళం రేపడమే కాంగ్రెస్ పార్టీ నైజంగా మారిందని విజయనగరం ఎంపీ, తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 2వ తేదీన మదనపల్లిలో హార్టీకల్చర్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగించే సమయంలో అక్కడి రైతులు సంతోషం వ్యక్తంచేస్తే... కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ మాత్రం ఉద్యోగాల కోసం యువత కేందమంత్రిని అడ్డుకున్నారని ప్రచారం చేయడం ఆ పార్టీ దిగజారుడుతనానికి అద్దం పడుతోదన్నారు. ▶2లో



బీసీల రిజర్వేషన్లపై మాట్లాడే నైతిక హక్కు వైకాపా నాయకులకు లేదు: మంత్రి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 05)

కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన తనను మంత్రిగా చేసిన ఘనత తెదేపాకే దక్కుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. విజయనగరం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. బీసీల రిజర్వేషన్లపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు, వైకాపా నాయకులకు లేదని ఆయన ఎద్దేవా చేశారు. వైకాపా నేత బొత్స సత్యనారాయణ అధికారంలో ఉండగా ఏమి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందిస్తోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. వెనుకబడిన వర్గాల బంగారు భవిష్యత్ కోసం సీఎం చంద్రబాబు రిజర్వేషన్లు అందించేందుకు కృషి చేస్తున్నారని, ఆయనకు అందరూ మద్దతు తెలపాలని కోరారు.



ప్రజల కళ్లల్లో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 5)

కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలనలో రాష్ట్ర ప్రజల కళ్లల్లో ఆనందం చూసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. సోమవారం మండల పరిధిలోని గుండ్లపాడు, ఉప్పలపాడు గ్రామాల్లో పర్యటించి, మీ భూమి మీ హక్కు పథకంలో భాగంగా భూములు రీ-సర్వే ద్వారా మంజూరైన రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. గుండ్లపాడు గ్రామంలో 1250, ఉప్పలపాడు గ్రామంలో 980 పట్టదారు పాసుపుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతుల భూములను బ్యాంకులో తాకట్టుపెట్టేందుకు కుట్రలు చేశారని, పట్టాదారుల పాసుపుస్తకాలు, పొలం గెట్టు రాళ్లలపై జగన్ బొమ్మ వేసుకుని దోచుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే ఎవరి భూమికి వారే వారసులు కావాలని మీ భూమి మీ హక్కు నినాదంతో రీ సర్వే విధానాన్ని మొదలుపెట్టి, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రజల ఆస్తులను కాపాడుతోందని వివరించారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, జగన్ రెడ్డి రద్దు చేసిన 33 రైతు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగి పునరుద్దరించారని గుర్తు చేశారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టులను అంత్యంత ప్రాధాన్య క్రమంలో తీసుకున్నామని జల్ జీవన్ మిషన్, వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణాలతో ఈ ప్రాంత రూపురేకలు మారిపోతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం క్షమారాణి, డిప్యూటి తహశీల్దార్ రాజశేఖర్ నాయక్, టీడీపీ నాయకులు సామినేని నరసయ్య, రాజబోయిన మధు, కుర్రి శివారెడ్డి, కళ్లం రామాంజిరెడ్డి, జూలకంటి చిరంజీవిరెడ్డి, సాతులూరి కుమార్, నర్రా గుర్వారెడ్డి, తోట వీరాంజి, డొంగరి చిన నాగయ్య, సామి రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు సిఐగా జగదీష్



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 5)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కందుకూరు సర్కిల్ కార్యాలయానికి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఎస్ జగదీష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ ప్రజలకు మరింత చేరువైన పోలీసింగ్ అందించేందుకు కృషి చేస్తామని సీఐ తెలిపారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతమైన పోలీసింగ్ అందిస్తామని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి

ఉండదు. రానున్న రెండేళ్లలో రూ.30వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు తాగునీరు ఇస్తాం. గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి. వైకాపా హయాంలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. పాలనలో పవన్‌కల్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారు. కరవు పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు ప్రణాళికలు రచించాం. రాయలసీమ దశ, దిశ మార్చిన ప్రభుత్వం ఎన్డీయే. ఈ ప్రాంతానికి రెండేళ్లలో రూ.24వేల కోట్లు ఖర్చు చేశాం. వైకాపా హయాంలో రాయలసీమకు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

అంతిమ లబ్ధిదారుడు ఎవరో తెలిసిపోయింది

వివేకా హత్య కేసులో వాస్తవాలు బయటకు వచ్చాయి. అంతిమ లబ్ధిదారుడు ఎవరో తెలిసిపోయింది. వివేకా హత్యపై జగన్ సమాధానం చెప్పాలి. మద్యం కుంభకోణంలోనూ అన్ని వేళ్లూ ఆయన వైపే చూపిస్తున్నాయి. వైకాపా హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలపై జగన్ సమాధానం చెప్పాలి. ఉచిత ఇసుక ప్రజల హక్కు.. అక్రమాలు జరిగితే ఎవరినీ వదిలిపెట్టం" అని చంద్రబాబు హెచ్చరించారు.

కేంద్రం సహకారంతో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి: పవన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని మళ్లీ పొడిగించుకున్నామని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. ఆగిపోయిన కార్యక్రమాన్ని కేంద్ర పెద్దలను సంప్రదించి మళ్లీ పనులు చేసుకుంటున్నామని చెప్పారు. వైకాపా హయాంలో రూ.2700 కోట్లే ఖర్చు చేసి ఏ ప్రాజెక్టూ పూర్తిచేయలేదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నీటి కొరత లేని ఉమ్మడి గోదావరిలోనూ రూ.6వేలకోట్లతో జేజేఎం పనులు చేపడతున్నామని వివరించారు. తాగునీటి పథకాల్లో ఫిల్టర్ బెడ్ నిర్వహణ చాలా కీలకమన్నారు. వైకాపా హయాంలో నీటి నిర్వహణ సక్రమంగా జరగక చాలా ఫిల్టర్ బెడ్‌లు దెబ్బతిన్నాయని పవన్ చెప్పారు.

బోగస్ ఫారం-7 సమర్పిస్తే కఠిన చర్యలు తీసుకోండి

తొలగించాలని కోరుతూ ఫారం- 7 సమర్పించాల్సి ఉంటుంది. అయితే హైదరాబాద్‌లోని ముషీరాబాద్, గోషామహల్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో కొందరి ఓటు తొలగించేందుకు భారీగా బోగస్ ఫారం-7లు సమర్పిస్తున్నారని ఇటీవల సీఈవోకు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. దీంతో అప్రమత్తమైన సీఈవో కార్యాలయం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఫారం-7లపై క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాతే ఓటు తొలగించాలని స్పష్టం చేసింది. ఫారం 7తో పాటు కొత్త ఓటు కోసం ఫారం 6, ఇతర దరఖాస్తుల్లోనూ ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం, డిక్లరేషన్ ఇస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందేనని సీఈవో స్పష్టం చేశారు. మరోవైపు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు బుధవారంతో ముగియనుంది.

రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మీద ఈ బృహత్తర తాగునీటి పథకాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని పవన్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3.27 కోట్ల మంది ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో 24,601 ఆవాసాల్లో 50,315 పనులను ఈ పథకం కింద చేపట్టనున్నట్లు వివరించారు.

ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'హర్ ఘర్ జల్ - జలజీవన్ మిషన్'కు 2019-24 మధ్య అధికారంలో ఉన్న ప్రభుత్వం తూట్లు పొడిచింది. రూ.26,000 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు పంపి, ఐదేళ్లలో కేవలం రూ.2,700 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. ప్రజల తాగునీటి కష్టాలను ఏమాత్రం పట్టించుకోలేదు" అని దుయ్యబట్టారు.

2024లో ఈ పథకం ముగిసిపోవాల్సిన తరుణంలో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు సి.ఆర్. పాటిల్, నిర్మలా సీతారామన్‌లను కలిసి విజ్ఞప్తి చేశామని గుర్తుచేశారు. వారి సహకారంతో ఈ పథకాన్ని 2028 వరకు పొడిగించుకుని, పనులను వేగవంతం చేశామని తెలిపారు. "గత ప్రభుత్వం ఖర్చు చేయగా మిగిలిన పనులతో పాటు, ఇప్పటికే మేము రూ.4,500 కోట్ల విలువైన పనులను పూర్తి చేశాం. మీరు మాపై ఉంచిన నమ్మకమే మాకు శ్రీరామరక్ష" అని పవన్ పేర్కొన్నారు.

తమది కక్షసాధింపుల ప్రభుత్వం కాదని, ప్రజాభివృద్ధిని మాత్రమే లక్ష్యంగా పెట్టుకుందని పవన్ స్పష్టం చేశారు. "దశాబ్దాలుగా తాగునీటి సమస్యతో అల్లాడుతున్న పులివెందుల నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పథకాలకు రూ.280 కోట్లు కేటాయించి 7 మండలాల్లోని 299 గ్రామాలకు నీరందిస్తున్నాం. అలాగే, వైసీపీ ఎంపీ ఉన్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు, పాడేరు నియోజకవర్గాల్లో రూ.2,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. మాకు పార్టీలు కాదు, ప్రజల సమస్యలే ముఖ్యం" అని ఉద్ఘాటించారు.

గత ప్రభుత్వ హయాంలో తమ పార్టీకి మద్దతిచ్చారనే కారణంతో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని తాళ్లమాపురం గ్రామ ప్రజలను నాటి శాసనసభ్యుడు తీవ్రంగా అవమానించారని, వారి వినతిపత్రాన్ని కళ్లెదుటే నలిపి పడేశారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామాల అభివృద్ధి కోసం తక్షణమే రూ.3.5 కోట్లతో సీసీ రోడ్లు, తాగునీటి పథకాలను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సమక్షంలో ప్రకటించారు.రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మౌలిక వసతులను కల్పిస్తున్నామని గణాంకాలతో వివరించారు. "రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2024 వరకు నిర్మించిన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్ల సామర్థ్యానికి అదనంగా 50 శాతం నుంచి 175 శాతం వరకు కేవలం ఈ ఐదేళ్లలోనే నిర్మించబోతున్నాం" అని తెలిపారు. నీటిని అందించడం ప్రభుత్వ బాధ్యత అయితే, దాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అవంతి పొలిటికల్ గ్యాప్...జనసేన పిలుస్తోందా ?

ఆయన ప్రస్తుతం తన విద్యా సంస్థలను చూసుకుంటూ వస్తున్నారు. ఆయన ఏ రాజకీయ పార్టీ వేదికల మీద అసలు కనిపించడం లేదు. దాంతో ఆయన రాజకీయ భవిష్యత్తు మీద రకరకాలైన ఊహాగానాలు వస్తున్నాయి. ఇక ఇటీవల భీమిలీ రాజకీయాలో కీలక మార్పులు వచ్చాయి. వైసీపీ భీమిలీ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాస్ టీడీపీలో చేరిపోయారు.

వైసీపీలోకి అనుకున్నా :దాంతో అవంతి శ్రీనివాస్ తిరిగి వైసీపీలోకి వస్తారు అని అంతా భావించారు. ఆయన రావాలని వైసీపీలో ఉన్న వారు కూడా కోరుకున్నారు. కానీ బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూషను అక్కడ ఇంచార్జిగా నియమిస్తూ వైసీపీ అధినాయకత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దాంతో అవంతికి వైసీపీతో శాశ్వతంగా తలుపులు మూసుకుని పోయాయని అంటున్నారు. ఆయనకు ఇపుడు రెండే ఆప్షన్లు ఉన్నాయని అంటున్నారు. జనసేన బీజేపీలలో ఏదో ఒక పార్టీలో ఆయన చేరక తప్పదని అంటున్నారు. టీడీపీలో గంటా ఉన్నారు, ఆయన పోటీ చేయకపోతే వారసుడు గంటా రవితేజాని బరిలోకి దించుతారు. దాంతో టీడీపీలో రీ ఎంట్రీ కష్టమని తేలుతోంది.

జనసేన ఆఫర్ :ఇక అవంతి శ్రీనివాస్ చేరాలి అనుకుంటే జనసేనలో చాన్స్ ఉంటుంది అని అంటున్నారు. రెండు సార్లు భీమిలీ ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన ఆయన వస్తానంటే జనసేన చేర్చుకోవడం ఖాయమని అంటున్నారు. అయితే కూటమిలో పొత్తులు ఉన్నంతకాలం భీమిలీ టికెట్ అయితే దక్కే చాన్స్ అవంతికి లేదని అంటున్నారు. అదే సమయంలో జనసేనలో చేరితే వేరే నియోజకవర్గంలో అయినా పోటీకి ప్రయత్నం చేసుకోవచ్చు అనుకుంటే మాత్రం ఆయన జనసేనలో చేరడం ఖాయమని అంటున్నారు. ఒక వేళ జనసేనలో కాకపోతే బీజేపీలో కూడా చేరేందుకు ఆయనకు మరో అవకాశం ఉంది. కానీ బీజేపీలో చేరితే టికెట్ విషయంలో ఎదురు చూడాల్సి ఉంటుందని అంటున్నారు. మొత్తం మీద అవంతి ముందు రెండు పొలిటికల్ ఆప్షన్స్ ఉన్నాయని అంటున్నారు. అయితే డీలిమిటేషన్ కనుక జరిగితే అవంతికి వైసీపీ టీడీపీలో సైతం అవకాశాలు ఉంటాయని అంటున్నారు. మొత్తం మీద మరి కొంత కాలం వేచి చూస్తారా లేదా ఇపుడే ఆయన కీలక నిర్ణయం తీసుకుంటారా అన్నది చూడాల్సి ఉంది.

వాళ్లంతా పాక్ వైపు ఉంటే.. రష్యా భారత్ వెన్నంటే ఉంది - జైశంకర్

మాట్లాడుతూ.. 1950వ దశకంలో ప్రపంచంలోని పలు దేశాలు పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చినప్పుడు సోవియట్ రష్యా మాత్రం భారత్ వెన్నంటే నిలిచిందన్నారు.1971లో దాయాదితో యుద్ధ సమయంలోనూ భారత్‌కు మాస్కో సాయం చేసిందన్నారు. అప్పట్లో పాక్‌కు మద్దతుగా అమెరికా నిలిచిన విషయాన్ని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా భారత్-రష్యా మధ్య సత్సంబంధాలు కొనసాగుతుండడాన్ని ఆయన ప్రస్తావించారు. మాస్కోతో దిల్లీ సంబంధాలపై పాశ్చాత్య దేశాలు ప్రశ్నలు లేవనెత్తుతున్న వేళ విదేశాంగ మంత్రి ఈ విధంగా స్పందించారు.

ఆ 'ఇద్దరు' ఎవరు?.. ఏమిటీ ఈ డెడ్‌హెడింగ్?

అమెరికా తన విదేశాంగ విధానాలను క్రమంగా మార్చుకుంటోందని.. తన దేశీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యవహరిస్తోందని జైశంకర్ పేర్కొన్నారు. దానికి ప్రతిగా చైనా ఎదుగుతోందన్నారు. అమెరికా-చైనాల మధ్య తీవ్ర పోటీ ఉందన్న విషయం యావత్ ప్రపంచానికి తెలిసిందేనన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వర్ధమాన దేశాలు కూడా సొంత ప్రయోజనాలను గుర్తించి, తమ వ్యూహాత్మక భాగస్వాములను పెంచుకుంటున్నాయన్నారు.

జగన్ ఇమేజ్ ఓకే....లీడర్లు మాత్రం ?

ఎంతో కొంతమంది ద్వితీయ తృతీయ శ్రేణి నాయకులు వెళ్లిపోవడం సహజం. అలాగే ఆయన ప్లేస్ ని కూడా భర్తి చేసుకోవడం ఒకింత శ్రమగానే ఉంటుంది. పైకి మాత్రం నాయకులు పోయినా ఫరవాలేదు, మాకు కార్యకర్తలు ఉన్నారని అంటూంటారు. కానీ ఒక నియోజకవర్గం స్థాయి నాయకుడిని తయారు చేసి జనం మెప్పించేలా చేయడం అన్నది అతి పెద్ద కసరత్తుగానే చూడాలి.

వైసీపీ భిన్నమే :ఈ విషయంలో మాత్రం వైసీపీ భిన్నమైన పంధాలోనే పోతోంది అని అంటారు. ఏ రాజకీయ పార్టీలో అయినా అలకలు అసంతృప్తులు అన్నవి సహజం. వాటి మీద ఎవరైనా కాస్తా దూరంగా ఉంటే బుజ్జగించే ప్రయత్నాలు జరుగుతాయి. వారికి నచ్చ చెప్పి తమ దారిలోకి తెచ్చుకునే విధంగా ఒక ఎక్సర్ సైజ్ అయితే తెర వెనక జరుగుతుంది. దాని కోసం ఒక పటిష్టమైన యంత్రాంగం కూడా ఉంటుంది. వైసీపీ విషయంలో చూస్తే వెళ్ళే వారు వెళ్లనీ అన్న వైఖరి ఎక్కువగా కనిపిస్తోంది అని అంటారు. నిజమే ఇష్టం లేని వారిని పట్టి ఉంచలేరు. కానీ అన్ని వేళలలో బలీయంగా వ్యతిరేకత ఉండకపోవచ్చు. ఎక్కడైనా అలక నుంచి అసంతృప్తిగా మారుతుంది. అక్కడ నుంచి అది కాస్తా ముదిరి అసమ్మతిగా బలపడుతుంది. ఆ మీదట వ్యతిరేకతతో స్థిరపడుతుంది. ఇలా వివిధ దశలుగా మారిన తరువాతనే ఎవరైనా పార్టీని వీడాలని అనుకుంటారు. అందువల్ల మొదటి దశలోనే అంటే అలకల సమయంలోనే దగ్గరకు పిలిచి సముదాయిస్తే అక్కడితో ఆ వ్యవహారం పెరిగి పెద్దది కాకుండా ఉంటుంది. దీని కోసమే పార్టీలలో ట్రబుల్ షూటర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటారు.

ఇద్దరికీ ఇబ్బందిగానే :ఏ నాయకుడూ తాను ఉన్న పార్టీ నుంచి బయటకు పోవాలని అంత సులువుగా అనుకోరు. అవకాశవాదులను పక్కన పెడితే పార్టీలో ముందు నుంచి ఉన్న వారు చాలా కాలం ప్రయాణించిన వారు వేరే పార్టీలోకి వెళ్లాలని అక్కడ తమ రాజకీయ జాతకాన్ని పరిశీలించుకోవాలని రిస్క్ అయితే చేయరు. అనివార్యమైన పరిస్థితులు కనుక ఉంటేనే వారు అలా నెట్టబడతారు. మరి వైసీపీలో అలాంటి వాతావరణం ఉందా అన్నది సమీక్షించుకోవాలని అంటున్నారు. ఈ మధ్య కాలంలో చూస్తే వరసగా నియోజకవర్గం స్థాయి నేతలు అంతా పార్టీని వీడిపోతున్నారు. దానికి ప్రత్యర్థి పార్టీల ఆపరేషన్ ఆకర్ష్ అతి పెద్ద ఆయుధంగా ఉంటే ఉన్న పార్టీలో ఏదో దశలో గ్యాప్ అన్నది ముదరడం వల్లనే ఇలా జరుగుతోంది అని అంటున్నారు. నాయకులను తయారు చేసుకోగలమని అంతా చెబుతారు కానీ అదంత సులువు అయితే కాదు, అలాగని తల ఎగరేసే వారిని ఉంచుకోమని కానీ ఈ రెండింటికీ మధ్యన ఒక అనుసంధానం ఏదో ఉంటుంది. దానిని పట్టుకుంటే వలసల బెడద చాలా వరకూ తగ్గుతుంది అని అంటున్నారు.

కాంగ్రెస్‌ది నకిలీ వార్తల రాజకీయం.. అబద్ధాల ప్రచారంతోనే ఆ పార్టీ పతనం: ఎంపీ కలిశెట్టి

కాంగ్రెస్ నాయకులు ఆ వీడియోను ఉద్దేశపూర్వకంగా కత్తిరించి, వక్రీకరించి ఒక కల్పిత కథనాన్ని అల్లారని ఆయన మండిపడ్డారు. దేశంలో అతిపురాతన పార్టీగా చెప్పుకొనే కాంగ్రెస్ నాయకులు లేని అంశాన్ని ఉన్నట్టుగా చూపిస్తూ సోషల్ మీడియా వేదికగా విష ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఇందుకు బాధ్యత వహిస్తూ జైరాం రమేష్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడే వాస్తవాలు ఏంటో తెలుసుకోకుండా, కనీస పరిశీలన చేయకుండా ట్వీట్ చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా చేసిన ఆ తప్పుడు పోస్టును జైరాం రమేష్ తక్షణమే తొలగించాలని ఎంపీ కలిశెట్టి డిమాండ్ చేశారు.

ఎఐ ఇంటర్వ్యూలతో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి: లోకేశ్

నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 లీప్ స్కూళ్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి. మౌలిక సదుపాయాల పురోగతికి డీఈవోలు, ఎంఈవోలు, సీఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించాలి. రాష్ట్రంలోని 7 వేల హైస్కూళ్లలో పూర్తిస్థాయి కంప్యూటర్ ల్యాబ్‌లు, అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుపై దృష్టి పెట్టాలి. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా ఈ ఏడాది 5 లక్షల మందికి శిక్షణ అందించేలా చర్యలు చేపట్టాలి" అని మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్, నేషనల్ అప్రెంటిస్‌షిప్ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని యువతకు సూచించారు.

రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగ యువతీయువకుడిని స్కిల్ పోర్టల్‌లోకి తీసుకురావాలని లోకేశ్ ఆదేశించారు. ఏఐ ఆధారిత ఇంటర్వ్యూల ద్వారా వారి నైపుణ్యాలను గుర్తించి ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం చేయాలని సూచించారు. సీడాప్, ఓంక్యాప్ ద్వారా జర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషల్లో శిక్షణ ఇప్పించి అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ అక్రమ అరెస్టును ఖండించండి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 5)

ప్రజల సంపదను కార్పోరేట్లకు దోచిపెట్టే రామాయపట్నం పోర్ట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్‌ను సోమవారం ఉదయం 6 గంటలకే కందుకూరు పట్టణంలో అక్రమంగా హౌస్ అరెస్టు చేసి మధ్యాహ్నం 3 గంటల వరకు పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్భందించడాన్ని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం రమేష్ తీవ్రంగా ఖండించారు. ఈ చర్య ప్రజాస్వామిక వాదుల గొంతునొక్కటం తప్ప మరొకటికాదన్నారు. అరెస్టులు, నిర్భందాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరన్నారు.రామాయపట్నం పోర్టు, ఇండోసోల్, బిపిసిఎల్ కంపెనీలను ప్రభుత్వ రంగంలో ఉంచాలని, తద్వారానే ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అందుకోసం సిఐటియు ఎంతటి పోరాటాన్ని అయినా చేయడానికి వెనకాడబోదని అన్నారు. ఉద్యమకారుల పట్ల పోలీసులు ప్రజాస్వామ్య పద్ధతిని అవలంబించాలని కోరారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
06.10.26 మంగళవారం

ప్రతి ఇంటికీ స్వచ్ఛ జలం..

- ప్రొద్దుటూరు నుంచి జల విప్లవానికి శ్రీకారం
- రూ.30,156 కోట్ల జల జీవన్ మిషన్ – అమరజీవి జలధార
- రాష్ట్రవ్యాప్త పనులకు ఘనంగా శ్రీకారం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరణ
- రూ.3.27 కోట్ల గ్రామీణ ప్రజలకు ప్రయోజనం..
- రూ.27.36 లక్షల ఇంటింటి కుళాయి కనెక్షన్లు
- 77,243 కిలోమీటర్ల పైప్‌లైన్లు..
- 1,426 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నీటిశుద్ధి కేంద్రాలు





(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, అక్టోబర్ 5)

రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ కుటుంబానికి సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని ఇంటింటికీ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జల జీవన్ మిషన్–అమరజీవి జలధార' బృహత్తర కార్యక్రమానికి వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గ కేంద్రంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ మాధవ్ చేతుల మీదుగా ప్రొద్దుటూరులో పైలాన్, శిలా ఫలకాలు ఆవిష్కరించి రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న తాగునీటి అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రాబోయే మూడు దశాబ్దాల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ ప్రణాళిక ద్వారా రాష్ట్రంలోని కోట్లాది ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి రానుంది. రూ.30,156 కోట్ల భారీ అంచనా వ్యయంతో చేపట్టిన ఈ కార్యక్రమం రాష్ట్ర గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థలో సమూల మార్పునకు నాంది పలకనుంది.

ప్రతి ఇంటికీ కుళాయి.. ప్రతి కుటుంబానికీ స్వచ్ఛమైన నీరు

'జల జీవన్ మిషన్–అమరజీవి జలధార'లో భాగంగా రాష్ట్రంలోని గ్రామీణ కుటుంబాలకు స్థిరమైన నీటి వనరుల ద్వారా తగిన పరిమాణంలో, సురక్షితమైన తాగునీటిని అందించనున్నారు. ఒక్కో వ్యక్తికి రోజుకు సగటున 55 లీటర్ల నీరు అందించేలా ప్రణాళిక రూపొందించారు. రాష్ట్రవ్యాప్తంగా 32 సమగ్ర తాగునీటి సరఫరా పథకాలు, 50,283 ఏక గ్రామ తాగునీటి సరఫరా పథకాలు చేపట్టడం ద్వారా సుమారు 3.27 కోట్ల గ్రామీణ ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 1,426 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నీటిశుద్ధి కేంద్రాలు, 14,995 నీటి నిల్వ నిర్మాణాలు, 77,243 కిలోమీటర్ల పైప్‌లైన్లు, 27.36 లక్షల ఇంటింటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నారు.

కడపతో పాటు రాయలసీమకు గండికోట జలాశయం ద్వారా నీటి భద్రత..

మదనపల్లి విభాగం సమగ్ర రక్షిత తాగునీటి సరఫరా పథకం–రెండో దశ

నీటి వనరు: గండికోట జలాశయం

అంచనా వ్యయం: రూ.1,000 కోట్లు

లబ్ధి: 3 మండలాలు, 642 ఆవాసాలు, 5.35 లక్షల జనాభా.

గండికోట జలాశయాన్ని ప్రధాన నీటి వనరుగా వినియోగిస్తూ మదనపల్లి విభాగంలో సమగ్ర రక్షిత తాగునీటి సరఫరా పథకం రెండో దశను చేపట్టనున్నారు. ఈ పథకం ద్వారా మూడు మండలాల్లోని 642 ఆవాసాలకు తాగునీటి భద్రత కల్పించడంతో పాటు సుమారు 5.35 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన నీరు అందుబాటులోకి రానుంది.

పుంగనూరు–పలమనేరు–కుప్పం విభాగాల సమగ్ర రక్షిత తాగునీటి సరఫరా పథకం–రెండో దశ

నీటి వనరు : గండికోట జలాశయం

అంచనా వ్యయం : రూ.1,886 కోట్లు

లబ్ధి : 17 మండలాలు, 2,670 ఆవాసాలు, 16.11 లక్షల జనాభా.

గండికోట జలాశయం నుంచి నీటిని సేకరించి పుంగనూరు, పలమనేరు, కుప్పం విభాగాల్లోని గ్రామీణ ప్రాంతాలకు సరఫరా చేసేలా ఈ భారీ పథకాన్ని రూపొందించారు. 17 మండలాల్లోని 2,670 ఆవాసాలకు రక్షిత తాగునీటి సదుపాయం కల్పించడం ద్వారా 16.11 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది.

రాష్ట్రవ్యాప్తంగా కీలక తాగునీటి ప్రాజెక్టులు

అవుకు జలాశయం–బనగానపల్లె తాగునీటి పథకం

నీటి వనరు: అవుకు జలాశయం


అంచనా వ్యయం: రూ.510 కోట్లు

లబ్ధి: 161 ఆవాసాలు, 3.91 లక్షల జనాభా.

అవుకు జలాశయం నుంచి నీటిని సేకరించి బనగానపల్లె



4



బాపట్లలో పోస్ట్ హార్వెస్టింగ్ టెక్నాలజీ కేంద్రం ప్రారంభం

మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి

రూ.5 కోట్లతో నిర్మించిన నూతన భవనం ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 5)

ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో రూ.5 కోట్లతో బాపట్లలో నిర్మించిన పోస్ట్ హార్వెస్టింగ్ టెక్నాలజీ కేంద్రం నూతన భవనాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, సహచర శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. (తరువాయి 5లో...)





9న కొండేపి నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన

నర్సింగోలులో 8,500 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ

'మీ భూమి–మీ హక్కు' కార్యక్రమంలో రాజముద్రతో పాస్‌పుస్తకాలు అందజేత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 5)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదీన కొండేపి నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి రాజా బాబుతో కలిసి సోమవారం పరిశీలించారు. కలికివాయి, బిట్రగుంట, నర్సింగోలు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటనకు అనువైన స్థలాలను మంత్రులు, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం నర్సింగోలులోని శ్రీ రామలింగేశ్వర స్వామి, పార్వతీదేవి ఆలయంతో పాటు శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతుల (తరువాయి 4లో...)

పొదిలి వక్ఫ్ బోర్డులో ఎలాంటి అవినీతి జరగలేదు

మాజీ అధ్యక్షుడు ముల్లా షుకుర్

ఖురాన్ పై ప్రమాణానికి సిద్ధమని సవాల్

కమిటీ సభ్యులకు ప్రాణహాని ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా పాలన



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 5)

పొదిలి ముస్లిం వక్ఫ్ బోర్డు కమిటీ పాలనలో ఎటువంటి అవినీతి జరగలేదని, బోర్డు ఆస్తుల పరిరక్షణే ధ్యేయంగా కమిటీ నిష్పక్షపాతంగా వ్యవహరించిందని మాజీ వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు ముల్లా షుకుర్ స్పష్టం చేశారు. (తరువాయి 4లో...)

ముఖ్యమంత్రికి బద్వేలు టీడీపీ నాయకుల ఫిర్యాదు

పోలీసుల తీరు పై సీఎం సీరియస్

విచారణకు కలెక్టర్, ఎస్పీలకు ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 5)

బద్వేలు నియోజకవర్గంలో ఇటీవల టీడీపీ నాయకుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు, వారి పై కేసులు నమోదు చేసిన అంశం పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ప్రొద్దుటూరు పర్యటనలో (తరువాయి 4లో...)

ప్రతి ఇంటికీ స్వచ్ఛ జలం..









నియోజకవర్గంలోని 161 ఆవాసాలకు రక్షిత తాగునీటిని అందించనున్నారు. ఈ పథకం ద్వారా 3.91 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం కలగనుంది.

పీఏబీఆర్ జలాశయం
రాయదుర్గం సమగ్ర తాగునీటి పథకం
నీటి వనరు : పీఏబీఆర్ జలాశయం
అంచనా వ్యయం : రూ.390 కోట్లు
లబ్ధి : 153 ఆవాసాలు, 4.68 లక్షల జనాభా

పీఏబీఆర్ జలాశయాన్ని ఆధారంగా చేసుకుని రాయదుర్గం నియోజకవర్గంలోని 153 ఆవాసాలకు తాగునీటి సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. సుమారు 4.68 లక్షల మందికి ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుంది.

పీఏబీఆర్ జలాశయం–ఉరవకొండ తాగునీటి పథకం
నీటి వనరు : పీఏబీఆర్ జలాశయం
అంచనా వ్యయం : రూ.480 కోట్లు
లబ్ధి: 139 ఆవాసాలు, 3.75 లక్షల జనాభా

ఉరవకొండ నియోజకవర్గంలోని 139 ఆవాసాలకు పీఏబీఆర్ జలాశయం నుంచి రక్షిత తాగునీటిని అందించేందుకు ఈ పథకాన్ని చేపడుతున్నారు. 3.75 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన తాగునీటి వసతి కలగనుంది.

ధవళేశ్వరం–కడియం ప్రాంత సమగ్ర తాగునీటి పథకం
నీటి వనరు : ధవళేశ్వరం వద్ద గోదావరి
అంచనా వ్యయం : రూ.194 కోట్లు



లబ్ధి : 110 ఆవాసాలు, 5.71 లక్షల జనాభా.

గోదావరి జలాలను వినియోగించుకుని కడియం, పరిసర ఆవాసాలకు రక్షిత తాగునీటి సరఫరా అందించేలా ఈ పథకాన్ని రూపొందించారు. 110 ఆవాసాల్లోని 5.71 లక్షల మందికి దీని ద్వారా ప్రయోజనం చేకూరనుంది.

ఏలేరు జలాశయం–కాకినాడ విభాగం సమగ్ర తాగునీటి పథకం
నీటి వనరు : ఏలేరు జలాశయం
అంచనా వ్యయం : రూ.1,641 కోట్లు
లబ్ధి: 453 ఆవాసాలు, 11.40 లక్షల జనాభా

ఏలేరు జలాశయం నుంచి నీటిని సేకరించి కాకినాడ విభాగంలోని 453 ఆవాసాలకు రక్షిత తాగునీటిని అందించనున్నారు. ఈ భారీ పథకం ద్వారా 11.40 లక్షల మంది ప్రజలకు నీటి భద్రత లభించనుంది.

ఏలేరు జలాశయం–అనకాపల్లి విభాగం సమగ్ర తాగునీటి పథకం
నీటి వనరు : ఏలేరు జలాశయం
అంచనా వ్యయం : రూ.1,550 కోట్లు
లబ్ధి : 895 ఆవాసాలు, 13.07 లక్షల జనాభా

అనకాపల్లి విభాగంలోని 895 ఆవాసాలకు ఏలేరు జలాశయం నుంచి రక్షిత తాగునీటిని అందించేలా ఈ పథకం చేపడుతున్నారు. సుమారు 13.07 లక్షల మంది ప్రజలకు దీని ద్వారా ప్రయోజనం కలుగుతుంది.

తాండవ జలాశయం–నర్సీపట్నం తాగునీటి పథకం
నీటి వనరు : తాండవ జలాశయం
అంచనా వ్యయం : రూ.500 కోట్లు
లబ్ధి : 328 ఆవాసాలు, 3.15 లక్షల జనాభా

తాండవ జలాశయం నుంచి నీటిని సేకరించి నర్సీపట్నం నియోజకవర్గంలోని 328 ఆవాసాలకు రక్షిత తాగునీటిని అందించనున్నారు. 3.15 లక్షల మంది ప్రజలకు ఈ పథకం ప్రయోజనం చేకూర్చనుంది.

హీరమండలం–టెక్కలి,
నరసన్నపేట సమగ్ర తాగునీటి పథకం
నీటి వనరు : హీరమండలం జలాశయం
అంచనా వ్యయం : రూ.1,204 కోట్లు
లబ్ధి : 1,458 ఆవాసాలు, 11.55 లక్షల జనాభా


హీరమండలం జలాశయాన్ని ఆధారంగా చేసుకుని టెక్కలి, నరసన్నపేట నియోజకవర్గాల్లోని 1,458 ఆవాసాలకు రక్షిత తాగునీటి సరఫరా కల్పించనున్నారు. ఈ పథకం ద్వారా 11.55 లక్షల మంది ప్రజలకు నీటి భద్రత లభించనుంది.

పురుషోత్తపట్నం–రాజానగరం తాగునీటి పథకం
నీటి వనరు : పురుషోత్తపట్నం వద్ద గోదావరి
అంచనా వ్యయం: రూ.215 కోట్లు
లబ్ధి : 93 ఆవాసాలు, 4.14 లక్షల జనాభా

గోదావరి జలాలను వినియోగించుకుని రాజానగరం నియోజకవర్గంలోని 93 ఆవాసాలకు రక్షిత తాగునీటి సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. 4.14 లక్షల మంది ప్రజలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది.

కృష్ణా తీర ప్రాంత ఆవాసాల
సమగ్ర రక్షిత తాగునీటి సరఫరా పథకం
అంచనా వ్యయం : రూ.750 కోట్లు
లబ్ధి : 601 ఆవాసాలు, 5.86 లక్షల జనాభా

కృష్ణా తీర ప్రాంతంలోని 601 ఆవాసాలకు సమగ్ర రక్షిత తాగునీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. రూ.750 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ పథకం ద్వారా 5.86 లక్షల



మంది ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి రానుంది.

28 జిల్లాల్లో 8,494 ఏక గ్రామ తాగునీటి పథకాలు..

రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 8,494 ఏక గ్రామ తాగునీటి సరఫరా పథకాలను రూ.3,297 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. వీటి ద్వారా 28,089 ఆవాసాల్లోని సుమారు 239.13 లక్షల మంది ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించనున్నారు. గ్రామ స్థాయిలోనే నీటి వనరులను అభివృద్ధి చేసి ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షితమైన నీటిని అందించడమే ఈ పథకాల ప్రధాన ఉద్దేశ్యం.

రాబోయే 30 ఏళ్ల నీటి అవసరాలకు ప్రణాళిక...

జల జీవన్ మిషన్–అమరజీవి జలధార కేవలం ప్రస్తుత అవసరాలను తీర్చే పథకంగా కాకుండా రాబోయే 30 సంవత్సరాల గ్రామీణ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించడం ప్రత్యేకత. నీటి వనరుల లభ్యత, నీటి శుద్ధి, నిల్వ, పంపిణీ, పైప్‌లైన్ వ్యవస్థలను సమగ్రంగా అభివృద్ధి చేసి భవిష్యత్ తరాలకు కూడా తాగునీటి భద్రత కల్పించేలా ప్రణాళిక రూపొందించారు.

27.36 లక్షల కుటుంబాలకు ఇంటింటికీ కుళాయి..

ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా 27.36 లక్షల ఇంటింటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతో గ్రామీణ కుటుంబాలు దూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకునే పరిస్థితి తగ్గి, ఇంటి వద్దనే సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి రానుంది. మహిళలు, పిల్లలపై నీటి సేకరణ భారం తగ్గడంతో పాటు గ్రామీణ కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడనున్నాయి.

జల జీవన్ మిషన్‌కు కొత్త ఊపు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం జల జీవన్ మిషన్ అమలును పునఃసమీక్షించి, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా సమగ్ర ప్రణాళిక రూపొందించింది. రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన పనులను పూర్తి చేసి ప్రతి గ్రామీణ కుటుంబానికి కుళాయి కనెక్షన్ అందించేందుకు కార్యాచరణ రూపొందించగా, కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించి పనులను పూర్తి చేసేందుకు 2028 డిసెంబర్ వరకు గడువు కల్పించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమం గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో తాగునీటి వసతుల రూపురేఖలను మార్చే స్థాయిలో ఉండనుంది.

ప్రొద్దుటూరు వేదికగా అభివృద్ధికి మరో చారిత్రక అడుగు..

రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది ప్రజలకు ప్రయోజనం చేకూర్చే 'జల జీవన్ మిషన్–అమరజీవి జలధార' రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు వేదికగా ప్రారంభించడం వైఎస్ఆర్ కడప జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యతను తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ మాధవ్ చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరణతో రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి అభివృద్ధి పనులకు కొత్త వేగం లభించింది. ప్రతి ఇంటికీ కుళాయి.. ప్రతి కుటుంబానికీ స్వచ్ఛమైన నీరు.. ప్రతి గ్రామానికీ శాశ్వత నీటి భద్రత అనే లక్ష్యంతో సాగుతున్న ఈ కార్యక్రమం గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు సుస్థిర అభివృద్ధికి బలమైన పునాది వేయనుంది. స్వచ్ఛమైన తాగునీరు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ భారీ కార్యక్రమం స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో ఒక కీలక మైలురాయిగా నిలవనుంది.

ముఖ్యమంత్రికి బద్వేలు టీడీపీ నాయకుల ఫిర్యాదు

ఉన్న సీఎంను టీడీపీ బద్వేలు పట్టణ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి సోమవారం నేరుగా కలసి పరిస్థితిని వివరించారు.

ఎస్థానికంగా జరిగిన పరిణామాలు, పోలీసుల ఏకపక్ష వ్యవహారశైలిని టీడీపీ నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు నమోదు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు అందజేశారు. ఈ ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన సీఎం చంద్రబాబు, సమస్య తీవ్రతను పరిశీలించి జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ వ్యవహారంపై తగిన విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కడప జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెంగల్ రెడ్డి తెలిపారు. తమ ఫిర్యాదుపై సీఎం చంద్రబాబు తక్షణమే స్పందించి ఆదేశాలు ఇవ్వడం పట్ల వెంగల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో నిలబడిన పార్టీ శ్రేణులకు న్యాయం జరిగేలా చర్యలు ఉండాలని కోరినట్లు వారు తెలిపారు.

పాదిలి వక్ఫ్ బోర్డులో ఎలాంటి అవినీతి జరగలేదు



ఈ కమిటీ రాజీనామా చేసి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ, కొంతమంది ఉద్దేశపూర్వకంగా నిరాధారమైన అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడంతో పాటు దాడులను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. సోమవారం స్థానిక ఎన్జీవోస్ కాలనీలోని ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ వక్ఫ్ బోర్డు కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. గడిచిన కాలంలో బోర్డులో ఎక్కడా అవినీతికి తావులేకుండా, జమ, ఖర్చులు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. తాము ఏ తప్పు చేయలేదని చెబుతూ, ముస్లింలు పరమపవిత్రంగా భావించే ఖురాన్ పై ప్రమాణం చేయడానికి తమ కమిటీ సిద్ధంగా ఉందని, ఆరోపణలు చేస్తున్నవారు ఈ ప్రమాణానికి సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. వక్ఫ్ బోర్డుకు సంబంధించి ఎటువంటి సమాచారం కావాలన్నా నేరుగా బోర్డును సంప్రదించాలని కోరారు. గతంలో పోలీసుల సూచన మేరకు చేపల మార్కెట్ నిర్వాహకులు కొంతమంది తాత్కాలిక రేకుల షెడ్లు నిర్మించుకున్నారని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలోనే భూముల వేలం పాట నిర్వహించడంతో పాటు పక్కాగా ఆడిటింగ్ కూడా చేపించామని వెల్లడించారు.

ఎఅయితే, కొద్ది రోజులుగా తమపై జరుగుతున్న దుష్ప్రచారం కారణంగా కమిటీ సభ్యులకు ప్రాణహాని ఉందని, దీని పై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ముల్లా షుకూర్ తెలిపారు. సమావేశంలో మాజీ వక్ఫ్ బోర్డ్ కమిటీ సభ్యులు ముల్లా ఖాదర్ భాష, ముల్లా ఖాదర్ వలి, షేక్ ఖలీవుల్, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

9న కొండేపి నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన

సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల 9వ తేదీన రైతుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నెల 9వ తేదీన కొండేపి నియోజకవర్గంలోని నర్సింగోలులో సుమారు 8,500 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్‌పుస్తకాలను రైతులకు అందజేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కలికివాయి, బిట్రగుంట, నర్సింగోలు ప్రాంతాల్లో మూడు స్థలాలను పరిశీలించినట్లు మంత్రి తెలిపారు. నర్సింగోలు స్థలానికి సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక పంపించనున్నట్లు వెల్లడించారు. మరో రెండు, మూడు రోజుల్లో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి కార్యక్రమం ఖరారయ్యే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొండేపి నియోజకవర్గంలోని నర్సింగోలులో పర్యటించి 8,000 మందికి పైగా రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేయనున్నట్లు తెలిపారు. 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమం ద్వారా రైతులకు భూమిపై సంపూర్ణ హక్కు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్‌పుస్తకాలను రైతులకు అందజేయడం ద్వారా భూ హక్కులకు మరింత భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే సుమారు 4,000 ఎకరాల నిషేధిత భూములకు సంబంధించిన గ్రామ కంఠాల క్లియరెన్స్ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. నర్సింగోలు గ్రామంలో సుమారు 400 ఎకరాలకు క్లియరెన్స్ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు వేల ఎకరాలకు సంబంధించిన రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. కలికివాయి, బిట్రగుంట, నర్సింగోలు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం నర్సింగోలులో ముఖ్యమంత్రి పర్యటన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, ఇంటూరి నాగేశ్వరరావు, బి ఎన్ విజయ్ కుమార్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.











పోలింగ్ కేంద్రాల పరిశీలన





(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 5)

మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందస్తు పోలింగ్ కేంద్రాలను సోమవారం రెవిన్యూ, పోలీసు అధికారులు జాయింట్ ఇన్స్‌పెక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనోక్, డిప్యూటీ తహశీల్దార్ టి శివరామకృష్ణ, ఎంపిడిఓ బ్రహ్మయ్య, మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

వెలిగొండ ప్రాజెక్ట్ అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సమీక్ష



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 5)

వెలిగొండ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పై గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్ట్ ముంపు ప్రాంతాల ప్రజల పునరావాసం, పునరావాస ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, వెలగలపాయ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, వెలుగొండ ప్రాజెక్ట్ ప్యాకేజీ 4 కింద కొనసాగుతున్న పనుల పురోగతి, పనుల నాణ్యత తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.అలాగే కంబం సమీపంలోని వెలిగొండ గెస్ట్‌హౌస్ నిర్వహణ పై కూడా ఎమ్మెల్యే అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు నిర్ణీత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో, నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమీక్షా సమావేశంలో ఈఈ శ్రీనివాసులు, డీఈలు, ఏఈలు తదితర ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విద్య పునాది





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 5)

గిద్దలూరు పురపాలిక పరిధిలోని సెయింట్ ఫాల్స్ ప్రాథమి పాఠశాలలో చదువుతున్న బాల బాలికలకు యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సహకారంతో విద్యా సామాగ్రిని సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పగిడి వేణు గోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది బాల్య దశ నుంచి చదు వుపై ఆసక్తి పెంచుకుంటే ఉన్నత లక్ష్యాలను సాధిం చవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోన స్టీవెన్, ప్రధానోపాధ్యాయులు ఓ కొండారెడ్డి, ఉపాధ్యా యేతర సిబ్బంది, యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యులు రత్నం, సిద్దయ్య, నరేంద్రరెడ్డి, శోభారాణి, పీరయ్య, శ్రీనివాసులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. విద్యా సామాగ్రి అందుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

రూ.3,500కు తగ్గకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 5)

ఉల్లి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్), భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాయకులు డిమాండ్ చేశారు. మైదుకూరు మండలం అక్కులాయిపల్లె గ్రామంలో ఉల్లి పంట సాగు చేసిన రైతులు అందె వెంకటసుబ్బయ్య, మైలారు శ్రీనివాసులు, మైలారు వెంకటేశ్వర్లు తదితర రైతులను కలిసి పంట పరిస్థితి, మార్కెట్ ధరలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం వి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి శ్రీరాములు, మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్. షావల్లి మాట్లాడుతూ కడప జిల్లాలో సుమారు 15 వేల ఎకరాల్లో, మైదుకూరు మండలంలో సుమారు 2,400 ఎకరాల్లో ఉల్లి సాగు చేసినట్లు తెలిపారు. ఉల్లి పంట దిగుబడి ఒక మోస్తరుగా వచ్చినప్పటికీ ప్రారంభంలో మార్కెట్ ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులు సంతోషించారని తెలిపారు. అయితే ప్రస్తుతం వ్యాపారులు సిండికేట్‌గా మారి కొనుగోలు ధరను భారీగా తగ్గించారని ఆరోపించారు. గతంలో రూ.4,500 వరకు ఉన్న ధరను ప్రస్తుతం రూ.2,000-2,500కే కొనుగోలు చేస్తామని చెబుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలను సాకుగా చూపుతూ వ్యాపారులు ధరలు తగ్గిస్తున్నారని, అయితే వర్షాల కారణంగా ఉల్లి పంటకు పెద్దగా నష్టం జరిగినట్లు కనిపించడం లేదని నాయకులు తెలిపారు. ఒక్కసారిగా ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేక నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉల్లి సాగు అధికంగా జరిగిన మండలాల్లోని మార్కెట్ యార్డులలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాలుకు రూ.3,500కు తగ్గకుండా ఉల్లిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఉపయోగపడేలా శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే గత ఏడాది మాదిరిగానే ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఉల్లి రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఏఐకేఎస్, సీపీఐ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఆందోళనలు, పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మైదుకూరు పట్టణ కార్యదర్శి డి. సుబ్బరాయుడు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బి పీరయ్య, రైతు సంఘం నాయకులు వై సుబ్బిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





రూఫ్‌టాప్ సోలార్ పై ప్రజలకు అవగాహన

రూ.78 వేల వరకు సబ్సిడి



ఏపీసీపీడీసీఎల్ పరిధిలో 6, 7, 8 తేదీల్లో "సేవా సేతు అభియాన్" క్యాంపులు

ఏపీసీపీడీసీఎల్ సిఎండి పుల్లారెడ్డి

(షణ్ముఖ వెలుగు, విజయవాడ, అక్టోబర్ 5)

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్-ముఫ్త్ బిజ్లీ యోజనలో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల డిస్కమ్‌ల పరిధిలో "సేవా సేతు అభియాన్" క్యాంపులను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు సబ్ డివిజన్, జిల్లా స్థాయిలో ఈ క్యాంపులను నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏపీసీపీడీసీఎల్ ఆధ్వర్యంలో అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో "సేవా సేతు అభియాన్" క్యాంపులను నిర్వహించనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి పుల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ పి పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సౌర విద్యుత్‌ను చేరువ చేయడం, రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కల్పించడమే సేవా సేతు అభియాన్ ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. ఇంటి పైకప్పుపై సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకునే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా అర్హత కలిగిన గృహ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందన్నారు.

రూ.78 వేల వరకు సబ్సిడీ

పథకం కింద అర్హత కలిగిన గృహ వినియోగదారులకు కిలోవాట్‌కు రూ.30,000, 2 కిలోవాట్లకు రూ.60,000, 3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.78,000 వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని సీఎండీ తెలిపారు. "సేవా సేతు అభియాన్" క్యాంపుల ద్వారా ప్రజలకు పథకం అర్హతలు, దరఖాస్తు విధానం, సబ్సిడీ పొందే ప్రక్రియ, రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు, నెట్ మీటరింగ్ తదితర అంశాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపుల్లో బ్యాంకర్లు, సోలార్ విక్రేతలు, ఏపీసీపీడీసీఎల్ అధికారులు పాల్గొని వినియోగదారుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు పథకం అమలుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించనున్నారు. అర్హత ఉన్న ప్రతి గృహ వినియోగదారుడు పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని తన ఇంటినే విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని సబ్ డివిజన్, జిల్లా స్థాయిలో సేవా సేతు కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, పథకం ప్రయోజనాలను అర్హులైన ప్రతి గృహ వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎండీ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో సేవా సేతు క్యాంపులను సందర్శించి రూఫ్‌టాప్ సోలార్‌పై పూర్తి సమాచారాన్ని తెలుసుకుని పథకం ప్రయోజనాలను పొందాలని సీఎండీ కోరారు. పీఎం సూర్య ఘర్ పథకం లేదా సేవా సేతు క్యాంపులకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే ఏపీసీపీడీసీఎల్ 1912 కాల్ సెంటర్‌ను సంప్రదించి సమాచారం పొందవచ్చని అధికారులు తెలిపారు.

బాపట్లలో పోస్ట్ హార్వెస్టింగ్ టెక్నాలజీ కేంద్రం ప్రారంభం





బాపట్లలోని చిల్లర గొల్లపాలెంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో అఖిలభారత సమన్వయ కోత అనంతర ఇంజినీరింగ్ వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞాన పరిశోధన కేంద్రం, వర్క్‌షాప్, శిక్షణ కేంద్ర భవనాలను ప్రారంభించారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడుతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కేంద్రంలోని ఇంక్యుబేషన్ సెంటర్, అధునాతన యంత్ర పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించవచ్చన్నారు. పంటల కోత అనంతరం ప్రాసెసింగ్, నిల్వ, విలువ జోడింపు ద్వారా రైతులకు మెరుగైన ధర లభించేలా ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వి, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన టీడీపీ సీనియర్ నేత జి వి సుబ్బారెడ్డి

స్థానిక సమస్యలు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై సుదీర్ఘ చర్చ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 5)

ప్రొద్దుటూరు పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని టీడీపీ సీనియర్ నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ జి వి సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబుతో ఆయన ప్రత్యేకంగా చర్చించారు. పర్యటనలో భాగంగా జి వి సుబ్బారెడ్డి బద్వేలు ప్రాంతంలో నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల తీవ్రతను వివరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల పై ముఖ్యమంత్రితో మాట్లాడారు. స్థానికంగా పార్టీని మరింత బలోపేతం చేయడం, శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేయడం, క్షేత్రస్థాయి వ్యూహాల పై ఇరువురి మధ్య చర్చ జరిగింది. సుబ్బారెడ్డి తెచ్చిన సమస్యలపై సీఎం సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

గ్రీవెన్స్ అర్జీల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం

డిఆర్ఓ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)


ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీ పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి, నిర్ణీత కాలవ్యవధిలో పారదర్శకంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి పి వి రమణ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 303 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ మాట్లాడుతూ, సోమవారం గ్రీవెన్స్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా మాత్రమే శాశ్వతంగా పరిష్కరించగలమని పేర్కొన్నారు. అర్జీలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా చట్టపరిధిలో నాణ్యమైన పరిష్కారం లభించేలా చూసే బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. ఒకసారి సమర్పించిన అర్జీలు మళ్లీ మళ్లీ అదే సమస్య పై రాకుండా చూడాలని, మొదటిసారే సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్జీదారులకు స్పష్టమైన, సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని ఉద్ఘాటించారు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా అర్జీలు పెండింగ్‌లో పడకూడదని సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బందికి జిల్లా అధికారులు తగిన మార్గదర్శకత్వం చేస్తూ, అర్జీల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విపత్తు నిర్వహణ అధికారి మాధురి, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి అనుపమ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతిలతో పాటు పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించండి

ఎమ్మెల్యే ఇంటూరి గేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 5)
పల్లెపండుగ 3.0 పిఎంజిఎస్‌వై కింద మూడు రోడ్లను తారు రోడ్లుగా మార్చేందుకు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో పల్లెపండుగ 3.0 ద్వారా తారురోడ్ల నిర్మాణానికి రూ.8 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామాలలో రోడ్లు, తాగునీరు, స్మశానాల అభివృద్ధి తదితర మౌలిక వసతులన్నీ ఏర్పాటు చేయాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని తెలిపారు. కందుకూరు మండలంలోని అన్ని గ్రామాలకు రామతీర్థం నీటిని అందించే పనులు రూ.30 కోట్లతో జరుగుతున్నాయని, ఐదారు నెలల్లో పనులు పూర్తవుతాయని వెల్లడించారు. కొండికందుకూరు గ్రామంలో రూ.30 లక్షలతో ఇప్పటికే సీసీ రోడ్లు నిర్మించడంతో పాటు తల్లికి వందనం పథకం ద్వారా 206 మందికి ప్రతి ఏటా రూ.30 లక్షలు, అన్నదాత సుఖీభవ ద్వారా 260 మంది రైతులకు రూ.52 లక్షలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాలు, ఎన్నికలతో సంబంధం లేకుండా అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని, తమ ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తు పెట్టుకుని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ రాయపాటి సుభాషిని, శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ పార్టీల అధ్యక్షులు బైరపునేని రమణయ్య, తోకల రామకృష్ణ, ఈదర నరసయ్య, ఏఎంసి డైరెక్టర్ మాదాల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు బైరపునేని కోటయ్య, శ్రీకాంత్, రెబ్బవరపు మాల్యాద్రి, ఏకాంబరం నాగేశ్వరరావు, వెంకట్రావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, డిఈ మాలకొండయ్య, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.







ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

అర్జీల పై అక్కడికక్కడే స్పందించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 5)
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం 'ప్రజా దర్బార్' నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ప్రత్యక్ష అనుసంధానాన్ని బలోపేతం చేసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలు, వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యేకు అర్జీల రూపంలో అందజేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రహదారులు, మౌలిక వసతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర ప్రజా సమస్యలు ప్రజల నుంచి ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన ప్రధాన అంశాలుగా ఉన్నాయి. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి, సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమస్యలపై వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ ఒక వేదికగా పనిచేస్తుంది. ప్రజల నుంచి అందే ప్రతి అర్జీని పరిశీలించి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల రోజువారీ సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.





భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా అమలు చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)
ప్రమాదంలో మరణించిన భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్నట్లు రూ.10 లక్షల రూపాయలు, సహజ మరణం వారికి రూ.5 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుంచి గతంలో అమలు చేసిన 14 సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలులోని జిల్లా కార్మిక శాఖ కార్యాలయం ముందు ఏపీ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆర్ మోహన్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని, సంక్షేమ పథకాల అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా, నిర్మాణ కార్మికులను మోసం చేసిందని, కార్మికులు గత రెండు సంవత్సరాలుగా పోరాడిన ఫలితంగా మూడు సంక్షేమ పథకాలు మాత్రమే అమలు అమలు చేస్తూ మార్చి 1వ తేదీ సర్కులర్ నెంబర్ 6 విడుదల చేశారు , ప్రధానమైన భవనిర్మాణ కార్మికులకు ప్రమాదభీమాను, హాస్పిటలైజేషన్ భీమా అమలు చేయలేదని విమర్శించారు.గత 12 సంవత్సరాల్లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కు 5,000 కోట్ల రూపాయలు సెస్ రూపంలో జమ అయ్యాయి. వాటిలో 1,500 కోట్ల రూపాయలు మాత్రమే కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేసినట్లుచూపించారని. నిజానికి వాటిలో కూడా రూ.932 కోట్ల రూపాయలు తల్లికి వందనం పథకానికి తరలించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఏపి ప్రగతిల భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగారావు మాట్లాడుతూ చంద్రబాబు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని గురించి పట్టించుకోకుండా,పెట్టుబడుదారుల సంక్షేమం పట్ల శ్రద్ధ చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, గతంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారాఅమలు చేసిన 14 సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 2018 నుంచి పెండింగ్లో ఉన్న 46 వేల క్లెమ్‌లకు నిధులు విడుదల చేసి పరిష్కరించాలని, లేని యెడల కార్మికులకు ఆగ్రహానికి చంద్రబాబు కూటమి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐయఫ్‌టియు జిల్లా కార్యదర్శి టి వెంకట్రావు, ఐయఫ్‌టియు జిల్లా కోశాధికారి సిహెచ్ మోజెస్, సిహెచ్ తిరుమలరావు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, అపార్ట్మెంట్ వాచ్‌మెన్ సంఘం జిల్లా నాయకుడు వి పాపారావు, తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ గ్రీవెన్స్‌కు 100 ఫిర్యాదులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)
ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) యన్ యుగంధర్ బాబు, పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారులతో పోలీస్ అధికారులు ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 100 మంది అర్జీదారులు తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో అందించారు. అందిన ఫిర్యాదుల పై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్రంగా విచారణ జరిపి, నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. వివిధ సమస్యలతో పోలీసు కార్యాలయాలకు వచ్చే బాధితులకు పోలీసు శాఖ భరోసాగా నిలవాలని, ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని స్థితిలో ఉన్నవారికి ప్రత్యేక శ్రద్ధతో స్పందించి, వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు ట్రాఫిక్ సీఐ హజరత్తయ్య, కొండేపి ఎస్ఐ త్యాగరాజు, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ యాస్మిన్, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

విశిష్ట ప్రతిభా పురస్కారం అందుకున్న శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్‌కు ఘన సత్కారం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)
అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం మరియు ఒంగోలు నగర 150 వసంతాల వేడుకల సందర్భంగా ప్రతిష్టాత్మక "విశిష్ట ప్రతిభా పురస్కారం" అందుకున్న శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్‌ని విద్యాసంస్థల సిబ్బంది ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ హర్షిణి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాసరావుతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది గోరంట్ల రవికుమార్‌ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా విద్యారంగంలో అధ్యాపకుడిగా, విద్యావేత్తగా కొనసాగుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న శ్రీ గోరంట్ల రవికుమార్ గారు ఒంగోలు నగర అభివృద్ధితో పాటు విద్యారంగంలో కూడా తనదైన ముద్ర వేస్తున్నారని కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తూ సమాజ అభ్యున్నతికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలు, ఒంగోలు నగర అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి అందించిన విశిష్ట ప్రతిభా పురస్కారం ఆయన సేవలకు తగిన సముచిత గౌరవమని సిబ్బంది పేర్కొన్నారు. ఈ పురస్కారం గోరంట్ల రవికుమార్‌కి మరింత ఉత్సాహాన్ని, స్ఫూర్తిని అందించి, భవిష్యత్తులో విద్యా, సామాజిక రంగాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రేరణగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com

కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

100 శాతం గ్రాస్ వేతనం పునరుద్ధరించాలి

కోవిడ్ సేవలకు గుర్తింపేది?
సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి
పారామెడికల్ సిబ్బంది మహాధర్నాలో వక్తలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)

వైద్య, ఆరోగ్యశాఖలో ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, 100 శాతం గ్రాస్ వేతనం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీ ఎంహెచ్‌సీ జేఏసీ) రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం ప్రకాశం భవన్ వద్ద మహాధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వి జోయల్, జిల్లా జనరల్ సెక్రటరీ వి వెంకట సురేష్, మంజేష్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు జీజీహెచ్, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ఎంసీహెచ్, డీహెచ్ తదితర ఆరోగ్య సంస్థలకు చెందిన సుమారు 300 మంది పారామెడికల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు హాజరయ్యారు. ఎన్జిఓ తో పాటు పలు ఉద్యోగ సంఘాలు మద్దత్తు ప్రకటించాయి. వైద్య, ఆరోగ్యశాఖలో సుమారు 14,600 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసీ ఆఫీసర్లు, ఇతర పారామెడికల్ కేడర్లలో సేవలందిస్తున్నారని జేఏసీ నాయకులు తెలిపారు. దాదాపు 16 ఏళ్లుగా పారామెడికల్ పోస్టులకు రెగ్యులర్ నియామకాలు జరగకపోవడంతో అర్హత, అనుభవం ఉన్న ఉద్యోగులు కాంట్రాక్ట్ విధానంలోనే కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. దీర్ఘకాల సేవలను పరిగణనలోకి తీసుకుని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

కోవిడ్ సేవలకు గుర్తింపేది?

ఎన్జిఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.శరత్‌బాబు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించి క్రమబద్ధీకరణకు ప్రత్యేక విధానం రూపొందించాలని కోరారు. క్రమబద్ధీకరణ సాధ్యం కాని పక్షంలో సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, 100 శాతం గ్రాస్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆందోళనలకు ఏపీ జేఏసీ, ఏపీ ఎన్‌జిఓస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్జిఓ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులు గత నెల రోజులుగా న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్నా ఇంక్రిమెంట్లు, డీఏలు, ఇతర అలవెన్సులు లేకుండా కన్సాలిడేటెడ్ పేకు పరిమితమవుతున్నారని అన్నారు. కనీసం బేసిక్ పే, డీఏలు, వర్తించే అలవెన్సులు కల్పించడంతోపాటు క్రమబద్ధీకరించాలని కోరారు. కోవిడ్ సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడిన ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, ఏపీ ఎన్‌జిఓ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.

వేతన కోతలు ఎత్తివేయాలి....

2018 నుంచి వేతనాల్లో జరిగిన కోతలను పునఃసమీక్షించి న్యాయం చేయాలని, పే, డీఏ, హెచ్‌ఆర్‌ఏతో 100 శాతం గ్రాస్ వేతనాన్ని పునరుద్ధరించాలని జేఏసీ డిమాండ్ చేసింది. పారామెడికల్ కేడర్లలో రెగ్యులర్ నియామకాలకు వెంటనే నోటిఫికేషన్లు జారీ చేయాలని కోరారు

6న విధుల బహిష్కరణ...

డిమాండ్ల సాధనలో భాగంగా ఈ నెల 6న విధుల బహిష్కరణకు ఏపీ ఎంహెచ్‌సీ జేఏసీ పిలుపునిచ్చింది. అత్యవసర సేవలు, ఐసీయూ, క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఇతర కీలక రోగి సంరక్షణ సేవలకు మాత్రం ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. కార్యక్రమంలో ఏపీజీసీఎన్ఏ రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ ఎంహెచ్‌సీ జేఏసీ కమిటీ సభ్యులు ఎస్.సుమన్, జోన్-3 కోఆర్డినేటర్ ఎం.చిన్న కాశయ్య, జిల్లా అధ్యక్షులు వి.జోయల్, జిల్లా జనరల్ సెక్రటరీ వి.వెంకట సురేష్, సృజన, సురేష్, స్మిత, జోష్నా, ఆది, ప్రియ, హనుమంత్, మాధవరావు, వెంకట్‌రావు, ల్యాబ్ టెక్నీషియన్ నాయక్, రవి, అనస్థీషియా టెక్నీషియన్ వెంకట్, ప్రియాంక, రాకేష్, ఈఈజీ టెక్నీషియన్ రేష్మా, ఎమర్జెన్సీ టెక్నీషియన్ వెంకలరావు, ఫార్మసీ ఆఫీసర్ సింగయ్య తదితరులు పాల్గొన్నారు.









నూతన ఎస్ఐగా పులి శివ నాగరాజు బాధ్యతల స్వీకరణ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, అక్టోబర్ 5)

పొన్నలూరు కు నూతన ఎస్ఐగా పులి శివ నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిగా ఉంచుతానని తెలిపారు. ఆయనకు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ సత్యనారాయణ ఒంగోలు విఆర్‌కు బదిలీ అయ్యారు

పల్నాడు ఎస్పి జగదీష్ ఆదహల్లిని కలిసిన బిజెపి నేత పోకూరి కాశీపతి




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 5)

పల్నాడు జిల్లా ఎస్పి జగదీష్ ఆదహల్లిని మాచర్ల నియోజకవర్గ బిజెపి నేత పోకూరి కాశీపతి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పల్నాడు ఎస్పి మాచర్ల నియోజకవర్గంలోని శాంతి భద్రతల గురించి, పలు సమస్యల గురించి ఆరా తీయడం జరిగింది. అనంతరం ఎస్పీని శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.

అలనాటి ఉపాధ్యాయులను ఘణంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 5)

మండలంలోని మున్నంవారిపాలెం ఎంపిపి స్కూల్‌లో ఇంచార్జి హేచ్ఏమ్ విజయకుమారి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు తమకు 1987నుండి 2003 వరకు సేవలు అందించి తమకు విద్య-బుద్దులు నేర్పిన గురువులైన ఎస్.వెంకటేశ్వరరావు మాష్టారు మరియు సీతారావమ్మ టీచర్ కు పూలమాలలు అందించి దుశాలువ కప్పి ఘణంగా సన్మానించి తమ చిన్నతనంలో జ్ఞానజ్యోతిని వేలిగించి అక్షరాల నడకలు నేర్పి, జీవితంలో ఎలా నడవాలో నేర్పిన వారి గురువులకి పాదాభివందనం చేసారు.ఇ సందర్భంగా మాట్లాడుతూ తము నేడు ఈ స్థాయిలో ఉన్నామంటే, దానికి వారు ఆనాడు వేసిన బలమైన పునాదే కారణం అని తెలిపారు. చదువుతో పాటు క్రమశిక్షణను, సన్మార్గంలో నడిచే గుణాన్ని మాకు అలవాటు చేసారని తెలిపారు.అనంతరం అప్పాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పెరంట్స్ కమిటీ చైర్మన్ కుక్కల రవి, ఉపాధ్యాయులు విజయకుమారి, నిరజకుమారి, బాజి బాబు, వాణి, మున్నం లక్ష్మణ్‌రెడ్డి, మున్నం శంకరరెడ్డి, ఓరుగంటి సుబ్బరెడ్డి, కోకి దేవయ్య, కుక్కల శ్రీను, కుక్కల నాగరాజురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చీకటి గోపి లాకప్ డెత్ కారకులను అరెస్టు చేయాలి

గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను డిమాండ్ చేసిన దళిత నాయకులు
సిట్ ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది
పోలీస్ వైఫల్యం వాస్తవం అని ఒప్పుకున్న ఎస్పీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)

గుంటూరు జిల్లా తాడికొండ పోలీస్ స్టేషన్లో చీకటి గోపి అను దళిత యువకుడి లాకప్ డెత్ ఘటనలో సిట్ ఇన్వెస్టిగేషన్ కొనసాగుతుందని పోలీస్ వైఫల్యం వాస్తవమేనని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ దళిత నాయకులతో జరిగిన సమావేశంలో ఒప్పుకున్నారు. సోమవారం గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్‌ను కలిసి తాడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొన్నెకల్లు గ్రామంలో ఆటో డ్రైవర్గా జీవిస్తున్న చీకటి గోపి అనే దళిత యువకుడిని తాడికొండ సిఐ ఉమేష్, ఎస్ఐ జ్యోతి, మురళి అనే కానిస్టేబుల్ కొట్టి చంపిన విషయం పై దళితుల ఆందోళనలతో గుంటూరు జిల్లా ఎస్పీ ఓకుల్ జిందాల్ ఏఎస్పీ రవికుమార్, డిఎస్పీ మరో ఇద్దరు సీఐలతో కలిపి సిట్ ఏర్పాటు చేశారు. చింతజల్లు గోపి అను మాదిగ యువకుడు నెల్లూరు ప్రసాద్ అను తెలుగుదేశం నాయకుడి ఉంగరాన్ని తీసుకొని కుదవ పెట్టుకొనగా చీకటి గోపి అను మరో మాల ఆటో డ్రైవర్ను తాడికొండ పోలీసులు చిత్రహింసలు పెట్టి హంటర్ తో కొట్టి నేల మీద కూర్చోబెట్టి బూట్ కాలుతో పురుషాంగం పై తన్న టం వలన జ్వరం వచ్చి రెండు రోజులు తర్వాత గుంటూరు హాస్పిటల్ లో గత నెల ఒకటవ తేదీన మరణించాడన్నారు. తాడికొండ సీఐ ఉమేష్‌తో పాటు చీకటి గోపీని చావగొట్టిన వారిలో తెనాలిలొ ముగ్గురు దళిత యువకులను సీఐ రాములు నాయక్ తో పాటు లాఠీ లతో కొట్టిన మురళి ప్రధాన కారకుడు అన్నారు. ఈ విషయం బయట వారికి చెబితే గంజాయి కేసు పెడతామని దొంగ బంగారం కేసు పెడతామని బెదిరించడంతో చింతజల్లు గోపి అను మాదిగ యువకుడు పారిపోయాడన్నారు. ఇటీవల చింతజలు గోపి ప్రత్యక్ష సాక్షి చెప్పిన సాక్ష్యం ప్రకారం వెంటనే దీచూ 103 ఎస్సీ ఎస్టీ యాక్ట్ తాడికొండ సీఐ ఉమేష్ తదితరులపై కేసు మార్చవలసిందన్నారు. పోస్టుమార్టం రిపోర్టు కూడా తాడికొండ అధికారులు మేనేజ్ చేశారనే అనుమానం తమకుందని చీకటి గోపి శవాన్ని రీ పోస్టుమార్టం చేయించాలని దళిత నాయకులు జిల్లా ఎస్పీని డిమాండ్ చేశారు. విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్లో గాదే సాయి కృష్ణ అను 22 కేసులు ఉన్న కాపు యువకుడు రౌడీ షీటర్ ను సీఐ నాగరాజు చంపాడనే ఆరోపణతో శవం ఆచూకీ లేకపోయినా జనసేన నాయకులను సంతృప్తి పరచటానికి సీఐ నాగరాజును కానిస్టేబుళ్లను అరెస్టు చేసి జైలుకు పంపించారన్నారు. అలాగే క్రాంతి మాదిగ కేసులో కూడా విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తమ డిమాండ్లో అదే కృష్ణలంక సీఐ నాగరాజు మీద బలన్మరణం మరియు ఎస్సీ ఎస్టీ కేసుగా మార్పు చేశారని గుంటూరు జిల్లా ఎస్పీ ఓకుల్ జిందాల్ కు వివరించారు. సిట్ రిపోర్టు రాగానే సెక్షన్లు మారుస్తామని చీకటి గోపి మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ దళిత నాయకులకు హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా ఎస్పీని కలిసిన వారిలో మంద కృష్ణ మాదిగ, కొరివి వినయ్ కుమార్, నీలం నాగేంద్రరావు, నీలాంబరం, శిఖ సురేష్, బత్తుల వీరాస్వామి, దారా అంజయ్య, తదితరులున్నారు.

మెడికల్ కాంట్రాక్టర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ధర్నా

ధర్నాకు మద్దతు తెలిపిన ఏపీ యన్‌జిజిఓ అసోసియేషన్
ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, కార్యదర్శి ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వారికి సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, గ్రాస్ సాలరీ ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా శలవులు ఇవ్వాలని డిమాండు చేస్తూ ఒంగోలు కలక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ యన్‌జిజిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు, కార్యదర్శి ఆర్ సిహెచ్ కృష్ణారెడ్డి, ఏపి గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి మంజేష్, నాయకులు నాగరాజ కుమారి, రామ లక్ష్మి, మహేష్ బాబు, తదితరులు పాల్గొని వారికి సంపూర్ణ మద్దతు తెలియజేయనున్నారు.



యానాది యువకుడి పై కులం పేరుతో దాడి చేసిన చికెన్ షాపు యజమాని పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)

నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలోని ఎస్టీ యానాది కాలనీకి చెందిన కొమరగిరి తిరుపతయ్యపై కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన చికెన్ షాపు యజమాని గండికోట సతీష్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ డిమాండ్ చేశారు. కొమరగిరి తిరుపతయ్య తండ్రి చిన్న సుబ్బారావు. ఆయన అమ్మనబ్రోలు గ్రామంలోని ఎస్టీ యానాది కాలనీలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. బ్రతుకుదెరువు కోసం అదే గ్రామంలోని కనపర్తి బస్టాండ్ వద్ద గండికోట సతీష్ తండ్రి వెంకయ్యకు చెందిన చికెన్ షాపులో పనిచేస్తున్నారు. తిరుపతయ్యకు ఆదివారం రాత్రి నుంచి విరేచనాలు అవుతున్నప్పటికీ, ఆదివారం తెల్లవారుజామున సుమారు 4 గంటల నుంచి షాపులో పనిచేశారు. ఉదయం 9 గంటల సమయంలో తీవ్ర నీరసంగా ఉండటంతో ఇంటికి వెళ్లారు. అయితే ఉదయం 11 గంటల సమయంలో గండికోట సతీష్ తిరుపతయ్య ఇంటికి వెళ్లి, షాపు వద్ద నుంచి ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి, ఆసుపత్రికి తీసుకెళ్తానని తిరుపతయ్య భార్యకు చెప్పి అతన్ని షాపు వద్దకు తీసుకెళ్లినట్లు బాధిత కుటుంబం తెలిపింది. షాపు వద్దకు తీసుకెళ్లిన అనంతరం సతీష్ తిరుపతయ్యను కాలితో తన్ని, కులం పేరుతో దూషిస్తూ, ముఖంపై పిడిగుద్దులు గుద్దుతూ తీవ్రంగా కొట్టినట్లు బాధితుడు ఆరోపించాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన తిరుపతయ్యకు 108 ద్వారా ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొమరగిరి తిరుపతయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాది సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయమన్నారు. బాధితుడితో వెట్టిచాకిరీ చేయించుకుంటూ, అనారోగ్యంతో ఉన్న సమయంలో కూడా పనికి రావాలని ఒత్తిడి చేసి, అనంతరం కులం పేరుతో దూషిస్తూ దాడి చేసినట్లు వచ్చిన ఆరోపణలపై పోలీసులు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు గండికోట సతీష్‌పై ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ) చట్టం కింద కేసు నమోదు చేసి, బాధితుడికి మెరుగైన వైద్యం, రక్షణ కల్పించాలని కోరారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

యాదవుల మహాధర్నాతో దద్దరిల్లిన ఒంగోలు కలెక్టరేట్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)

సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు యాదవ వ్యతిరేక చర్యలను నిరసిస్తూ ప్రకాశం జిల్లా యాదవులు భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మిరియం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలలనుండి యాదవులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కందుకూరు లో మాజీ కౌన్సిలర్ దాసరి మాల్యాద్రి మరియు అతని కుమారునిపై అక్రమ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను పెట్టించిన దానిలో ఎమ్మెల్యే ఇంటూరి హస్తం ఉందని, రాజకీయ కారణాలు రాజకీయంగానే ఎదుర్కోవాలని ఇలా అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదని హెచ్చరించారు. అలాగే లింగసముద్రం మండలం అన్నెబోయిన పల్లె గ్రామంలో యాదవులు గంగమ్మ జాతర జరుపుకోకుండా ఇతర కులాలను రెచ్చగొట్టి అధికారులను అడ్డుపెట్టుకొని గంగమ్మ జాతర జరుపుకోకుండా చేశారని, ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యే అంటే ప్రజలందరికీ నీవే అని కేవలం తెలుగుదేశం వారికి మాత్రమే ఎమ్మెల్యే వి కావని గుర్తించాలని తెలిపారు. ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో ప్రశాంతం గా



ఉంచాల్సిన ఇంటూరి కులాల మధ్య చిచ్చు పెట్టి ఆనందం పొందటం మంచిది కాదని హెచ్చరించారు. బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా హరి మాట్లాడుతూ ఇంటూరి నాగేశ్వరరావు అధికారం శాశ్వతం కాదని మంచి పరిపాలన చేస్తానని నిన్ను ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఇలా కులాల మధ్య గొడవలు పెట్టి, అక్రమ కేసులు పెట్టి బెదిరించడం మంచి పద్ధతి కాదని గతంలో ఇలాగే యాదవులతో పెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే రాజకీయాలలో కనుమరుగై పోయాడని ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని దాసరి మాల్యాద్రి మరియు అతని కుమారునిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, అన్నెబోయిన పల్లె గ్రామంలో గంగమ్మ జాతర అన్ని యాదవ కులాచారాల ప్రకారం జరిపించాలని లేకపోతే నీవు ఒకసారి ఎమ్మెల్యే గానే మిగిలిపోతావని హెచ్చరించారు. బీసీ సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు బోట్లా సుబ్బారావు మాట్లాడుతూ ఇంటూరి నాగేశ్వరరావు యాదవులపై కక్ష కట్టారని కందుకూరు నియోజకవర్గంలో 30 వేల మంది యాదవ ఓటర్లు ఉన్నారని ఆ నియోజకవర్గం లో ఉన్న యాదవులందరూ నీమీద కక్ష కడితే నీవు తట్టుకోలేవని, తక్షణమే దాసరి మాల్యాద్రి పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, అన్నెబోయిన పల్లె గ్రామంలో గంగమ్మ జాతర కి ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా హరి, చావలి సుధాకర్, పెన్నా కృష్ణయ్య, చీమల రాజా, మద్దసాని నవీన్, అమ్మనబోయిన మాధవ, గొర్ల రమేష్, ఈర్ల వెంకటేశ్వర్లు, గంజి మాధవ, సన్న విజ్జాన్, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, చిత్తారి మాధవ, కొత్త గొర్ల నరసింహారావు, ఎల్లావుల మురళీకృష్ణ, నగళ్ళ నారయ్య, కుంభాల క్రాంతి కుమార్, అప్పన బోయిన రాజేష్ తదితరులు పాల్గొన్నారు.







మోడీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు





(షణ్ముఖ వెలుగు, జగ్గంపేట, అక్టోబర్ 5)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదినం సందర్భంగా మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి నాయకులు నిర్ణయించారు. అందులో భాగంగా సోమవారం మండలంలోని సాహతి స్కూల్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జి రంబాల వెంకటేష్, మండల ప్రెసిడెంట్ పల్ల రాము, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి రమ్య, రంబాల వెంకటేష్, సతీష్, స్వామి, పాలిక దేవి, వీరబాబు, సూరి, చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ జగదీష్



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 5)

కందుకూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా ఎస్ జగదీష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని సిఐకు ఎమ్మెల్యే సూచించారు.

10 వీల్‌చైర్ల ఉచిత పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)

రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ ఆధ్వర్యంలో సోమవారం మంగమూరు రోడ్డులోని ఆలపాటి ఆర్కేడ్ వద్ద 10 అపార్టుమెంట్లకు చెందిన నివాసితులకు సుమారు రూ.1.50 లక్షల విలువైన 10 వీల్‌చైర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు కోగంటి గోపాలకృష్ణ, సెక్రటరీ గుమ్మడి శ్రీధర్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ మొలకలపల్లి హరిబాబు, పాస్ట్ సెక్రటరీ నర్రా సురేంద్ర, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బండారు లక్ష్మీనారాయణ, ఆలపాటి ఆర్కేడ్ నివాసితులు మీరావలి, హనుమంతరావు, ప్రసాద్ తదితరులు, అలాగే 10 అపార్టుమెంట్ల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కోగంటి గోపాలకృష్ణ మాట్లాడుతూ, ఇప్పటివరకు రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ ద్వారా ఒంగోలు నగరంలో 200కు పైగా వీల్‌చైర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అవసరమైన వారికి మరిన్ని వీల్‌చైర్లు అందించేందుకు క్లబ్ తరఫున నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.

ప్రకాశం జిల్లాలో ఈ సంజీవని కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 5)

ప్రకాశం జిల్లాలో ఈ-సంజీవని టెలీమెడిసిన్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లాలో ఈ-సంజీవని కార్యక్రమం అమలు తీరు, ప్రజలకు అందుతున్న సేవలు, అవసరమైన మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో మొత్తం 62 ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో, ఇందులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో ఈ-సంజీవని కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గుర్తించిన ఆరోగ్య కేంద్రాల్లో పేషెంట్ కేర్ కోఆర్డినేటర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల ద్వారా ఈ-సంజీవని సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. రోగులకు నాణ్యమైన సాధారణ వైద్య సేవలతో పాటు మాతా-శిశు సంరక్షణ, చిన్నారుల వైద్య సేవలు, అంటువ్యాధులు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులకు సంబంధించిన వైద్య సలహాలు, కౌన్సెలింగ్, ఫాలోఅప్ సేవలు, వైద్య నిపుణుల టెలీ కన్సల్టేషన్, మానసిక ఆరోగ్య సమస్యలకు సంబంధించిన సేవలు అందించనున్నట్లు వివరించారు. అదే విధంగా జిల్లా ఆసుపత్రి కోఆర్డినేటర్ డాక్టర్ కె వి లక్ష్మీకుమారి మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాలోని 7 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మరియు కందుకూరు ఏరియా ఆసుపత్రులను ఈ-సంజీవని సేవల కోసం గుర్తించినట్లు తెలిపారు. ఆయా ఆసుపత్రుల్లో అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజలకు టెలీమెడిసిన్ సేవలను, స్పెషలిస్ట్ వైద్యుల అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా జిల్లా ఆసుపత్రి (రిమ్స్) ప్రతినిధులు ఈ సంజీవిని కార్యక్రమానికి ఒక ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేశామని తద్వారా స్పెషలిస్ట్ సేవలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బి శ్రావణ్ కుమార్, డాక్టర్ నబి, డాక్టర్ నిరంజన్, ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం అధికారి సుబ్బలక్ష్మి, జిల్లా మాస్ మీడియా అధికారి బి నరసింహారావు, డిప్యూటీ అధికారి కె ఏ రాజు, ప్రోగ్రాం అధికారులు ప్రభాకర్‌రెడ్డి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.





భీమవరం అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 5)

భీమవరం గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా జరుగుతున్న అనధికారిక మద్యం విక్రయాలు, ఆటోల ద్వారా బహిరంగంగా మద్యం సరఫరా చేయడంపై వైఎస్సార్‌సీపీ నాయకులు మరియు గ్రామస్తులు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సులభంగా అందుబాటులో ఉండటం వల్ల మద్యం మైనర్లకు చేరుతోంది. ముఖ్యంగా రోజువారీ కూలీలు, ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలు మద్యానికి అలవాటు పడటం వల్ల వారి ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. నివాస ప్రాంతాల్లో మద్యం విక్రయాలు, సేవనం వల్ల మహిళలు, చిన్నారుల భద్రత పై కూడా ఆందోళన నెలకొంటోందని తెలిపారు. ఈ సమస్య పై అధికారులకు వినతి పత్రం సమర్పించి, అనధికారిక మద్యం విక్రయాలు, ఆటోల ద్వారా మద్యం సరఫరా, అధిక ధరలకు విక్రయాలు, మైనర్లకు మద్యం చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటివింగ్ అధ్యక్షులు అమర్‌నాథ్ రెడ్డి, ఉలవపాడు మండల బూత్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, మండల ప్రచార విభాగం కార్యదర్శి ఆలూరి మోషే, సోషల్ మీడియా అధ్యక్షులు ఆలూరి మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం వరుణ జపం వరుణ హోమాలు

(షణ్ముక వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)

లోకకల్యాణార్థం సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థిస్తూ నిర్వహించు వరుణ జపం, వరుణ హోమాలకు ఆహ్వానం చేస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి ఆర్ శివశంకర్ తెలిపారు. మన రాష్ట్రంలో వర్షాభావ నివారణార్థం, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి సమస్త జీవకోటి క్షేమంగా ఉండేందుకు దేవాదయశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు 6-10-2026 మంగళవారం ఉదయం గం.6.54 నిలకు నగరంలోని కేశవస్వామిపేటలో వేంచేసియున్న శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి వారి దేవస్థానంలో వరుణ జపం, వరుణ హోమాలు జరుగుతాయన్నారు. ఉదయం 6.00 గంటల నుండి గోపూజ, మంగళవాయిద్యాలు, గణపతి పూజ, విష్వక్సేనారాధన, అఖండపారాధన, వరుణ్ణి, కాతక, వారుణాసువాక, పారాయణములకు ఋత్విగ్వరణ్ణి, మండపారాధన, ఋష్యశృంగ ఆహ్వాన, వరుణ హోమం, పూర్ణాహుతి, అష్టోత్తర శత కలశ, ఆవభ్రుధ స్నానం, నీరాజన, మంత్రపుష్పం తీర్థప్రసాద వినియోగం ఉంటాయని ఆర్ శివశంకర్ తెలియజేశారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

రైల్వే ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు టోకరా
రైల్వే ఇన్‌స్పెక్టర్ నంటూ రూ.లక్షల్లో వసూళ్లు



కంభంలో నిందితుడి అరెస్ట్
ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వ్యక్తుల మాటలను గుడ్డిగా నమ్మి మోసపోవద్దు
డీఎస్పీ సత్యనారాయణ



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 5)

రైల్వే శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నానని, ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులతో తనకు పరిచయాలు ఉన్నాయని నమ్మించి నిరుద్యోగులకు రైల్వే ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ లక్షలాది రూపాయలు వసూలు చేసిన నిందితుడిని కంభం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.3.20 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు, ఒక కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.4.50 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. విజయనగరం జిల్లా గజపతినగరం టౌన్‌కు చెందిన చెరుకూరి శ్రీను (40) పదో తరగతి వరకు చదువుకుని అనంతరం హోటళ్లలో పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. గతంలో వివిధ ప్రాంతాల్లో ఉంటూ మోసాలకు పాల్పడిన అతనిపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఏలూరు ప్రాంతంలో కారును అద్దెకు తీసుకుని డబ్బుల విషయంలో మోసానికి పాల్పడినట్లు, అనంతరం ప్రభుత్వ శాఖలో పరిచయాలు ఉన్నాయని చెప్పి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఒకరి వద్ద నుంచి రూ.3.50 లక్షలు తీసుకుని మోసం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అదే విధంగా రైల్వే శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నానని చెప్పి రైల్వేలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ రూ.5 లక్షలు తీసుకున్న ఘటనలో ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పెద్దాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోనూ రైల్వే ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ రూ.50 వేలు తీసుకుని మోసం చేసిన కేసు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

కంభంలోనూ అదే పంథా

గత మూడు నెలలుగా నిందితుడు కంభం గ్రామంలో వాసవి స్కూల్ సమీపంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని, రావిపాడు రోడ్డులో శ్రీనివాస డిజిటల్ జిరాక్స్ అండ్ ఫ్యాన్సీ స్టోర్ నిర్వహిస్తూ స్థానికులతో పరిచయాలు పెంచుకున్నాడు. తాను రైల్వే శాఖలో ఉద్యోగం చేస్తున్నానని, రైల్వే శాఖలో తనకు పలుకుబడి ఉందని, రాజకీయంగా కూడా పెద్దల పరిచయాలు ఉన్నాయని చెప్పి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగులను నమ్మించాడు. కంభం వెంకటేశ్వర లాడ్జి సమీపంలో పరిచయమైన పెద్దనల్లకాలువకు చెందిన పిల్లి చరణ్ రాజుకు రైల్వే శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని, తన పైఅధికారులతో మాట్లాడి మార్కాపురం రైల్వే స్టేషన్‌లో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి అతని వద్ద నుంచి రూ.66,500 తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే మరో మహిళను కూడా ఇదే విధంగా నమ్మించి రూ.4.88 లక్షలు తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. కంభంలోని రిలయన్స్ స్మార్ట్ బజార్‌లో పనిచేస్తున్న కళ్యాణ్ వద్ద నుంచి రూ.53 వేలు, కంభం టౌన్‌లోని రిలయన్స్ స్మార్ట్ బజార్ పక్కన ఉన్న ఏబీ ఎంటర్‌ప్రైజెస్ షాపు యజమాని వద్ద నుంచి సుమారు రూ.లక్ష తీసుకుని మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇదే విధంగా కంభం, మార్కాపురం రైల్వే స్టేషన్లలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురిని నమ్మించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు విచారణలో తేలింది.

గతంలోనూ పలు కేసులు

నిందితుడు గతంలో అనకాపల్లి, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, శ్రీకాకుళం, నల్గొండ తదితర జిల్లాల్లోనూ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. నల్గొండ జైలు నుంచి విడుదలైన అనంతరం కూడా తన మోసాలను కొనసాగిస్తూ కంభంలోనూ ఇదే విధంగా నిరుద్యోగులను టార్గెట్ చేసినట్లు పేర్కొన్నారు.

కంభం పోలీసుల చాకచక్యంతో అరెస్ట్

ఈ వ్యవహారంపై కంభం పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 114/2026, బీఎన్ఎస్ 318(4) కింద కేసు నమోదు చేశారు. మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్‌కుమార్ మీనా, ఐపీఎస్ ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ ఎన్. సత్యనారాయణ ఆధ్వర్యంలో కంభం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే. మల్లికార్జున, ఎస్ఐ ఏ. శివకృష్ణారెడ్డి, పోలీసు సిబ్బంది బృందంగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. రావిపాడు రోడ్డు సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, కేసుకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులను రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ రైల్వే లేదా ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వ్యక్తులను గుడ్డిగా నమ్మి డబ్బులు ఇవ్వవద్దని, అధికారిక నియామక ప్రక్రియను మాత్రమే నమ్మాలని సూచించారు. ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానం కలిగించే వ్యవహారాలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

కంభం పోలీసులను అభినందించిన డీఎస్పీ

నిందితుడిని చాకచక్యంగా అరెస్ట్ చేసి కేసుకు సంబంధించిన సొత్తును రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన కంభం సీఐ కే మల్లికార్జున, ఎస్ఐ ఏ శివకృష్ణారెడ్డి, పోలీసు సిబ్బందిని డీఎస్పీ సత్యనారాయణ అభినందించారు.

గర్భిణులు పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి





(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 5)

9వ జాతీయ పోషణ మాసం 2026లో భాగంగా కంభం 6 అంగన్వాడీ కేంద్రంలో అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మొదటి రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సీహెచ్. భారతి, మహిళా పోలీస్ శివలక్ష్మి, ఆశా కార్యకర్త శశికళ, హెల్పర్ రమాదేవితో పాటు తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త భారతి మాట్లాడుతూ గర్భిణులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతిరోజూ ఆకుకూరలు, పౌష్టికాహారం తీసుకోవాలని, ముఖ్యంగా మునగాకును ఆహారంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఇంట్లో మునగాకు వినియోగాన్ని పెంచాలని సూచించారు. గర్భిణులు గర్భస్థ శిశువుతో ప్రేమగా మాట్లాడటం ద్వారా తల్లి–బిడ్డ మధ్య అనుబంధాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. అలాగే బాలింతలు బిడ్డకు పాలు ఇచ్చే సమయంలో బిడ్డ కళ్లలోకి చూస్తూ ప్రేమగా మాట్లాడాలని సూచించారు. బిడ్డకు ప్రేమ, మాట, ఆట అందించడం ద్వారా శిశువు సమగ్ర అభివృద్ధికి తోడ్పడవచ్చని వివరించారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులు, బాలింతలు, తల్లిదండ్రులు, చిన్నారులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు





(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 5)

కంభం పట్టణంలోని అంగన్వాడీ కోడ్ నంబర్లు 73, 69, 71, 97 కేంద్రాల్లో 25వ అంగన్వాడీ ఉత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సూపర్‌వైజర్ గాలెమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యత, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ గాలెమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ అంటే కేవలం ఒక భవనం కాదని, అది మన పిల్లల భవిష్యత్తుకు పునాది అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారం, వ్యాక్సినేషన్, ఆరోగ్య సూచనలు అందిస్తూ అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ఆరోగ్యానికి వెన్నెముకగా నిలుస్తున్నాయని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు ఆరోగ్యంగా, చురుకుగా, తెలివిగా ఎదగడానికి అవసరమైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, ఆరోగ్య, పోషకాహార పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు కే జస్వంతి, ఏ మహాలక్ష్మి, ఎన్ నాగమణి, వివి లక్ష్మి, ఆయాలు, తల్లులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

కొండపి నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో
నాయకులు, కార్యకర్తలకు మంత్రి డాక్టర్ స్వామి పిలుపు

(షణ్ముఖ వెలుగు, కొండపి, అక్టోబర్ 5)

ఈ నెల 9 వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొండపి నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో సోమవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం ఐఓసి వద్ద దామచర్ల సత్య కార్యాలయంలో కొండపి నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొండపి నియోజకవర్గంలోని నర్సింగోలులో పర్యటించి 8,000 మందికి పైగా రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేయనున్నట్లు తెలిపారు. కలికివాయి, బిట్రగుంట, నర్సింగోలు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం నర్సింగోలులో ముఖ్యమంత్రి పర్యటన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గ పర్యటనకు అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు, కూటమి కార్యకర్తలు పాల్గొనేలా చూడాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ బూత్ ఇంచార్జ్ లు అందరూ సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని మంత్రి స్వామి అన్నారు. ఈ సమావేశంలో కొండపి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.





ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులకు ఉచిత భోజన వసతి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 5)

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పేద రోగులు, వారి బంధువులు మరియు ఆహార వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారికి ఉచిత భోజన వసతి ఏర్పాటు చేసి ఆపన్నహస్తం అందజేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి బంధువులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు, అనాధలకు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ట్రస్ట్ సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ ఈరోజు దాత చాట్ల హీమా వర్ధన్ కుటుంబ సభ్యుల సహకారంతో భోజనం అందించడం జరిగిందని, పేదవారికి ఆహారం అందించడం ద్వారా కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశను నింపుతుంది. ఈ సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తూ మరెందరికో ఉపశమనం కలిగించాలని మా లక్ష్యం అని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమం ద్వారా అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే పేదలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రోజు ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన హీమా వర్ధన్ వారి కుటుంబ సభ్యులకు ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గౌస్, బేబీ రాజ్, డేవిడ్, కిషోర్ బాబు, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.



కంభం అర్బన్ కాలనీలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఇంటింటా తనిఖీలు నిర్వహించిన సీఐ మల్లికార్జున





(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 5)

మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని అర్బన్ కాలనీలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ (ఇంటింటా తనిఖీలు) నిర్వహించారు. కంభం సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో కంభం ఎస్ఐ శివకృష్ణారెడ్డి, బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రారెడ్డి, సర్కిల్ పోలీసు సిబ్బంది, ప్రత్యేక పోలీసు బృందం కలిసి కాలనీలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు కాలనీలోని పలు వీధుల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వస్తువుల వివరాలను పరిశీలించారు. పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొనడంతో అర్బన్ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహణ కనిపించింది. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ మల్లికార్జున సూచించారు.

షణ్ముఖ వెలుగు

ePaper
www.shanmukhavelugu.com

తౌషిక్, మౌలాబీ మృతుల పై సీబీఐ విచారణ జరిపించాలంటూ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 5)
సింగరాయకొండలోని శ్రీచైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో అనుమానాస్పదంగా మృతి చెందిన తౌషిక్, అతని తల్లి మౌలాబీ మృతులపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఒంగోలు కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందా కృష్ణమాదిగ తెలిపారు. అద్దంకిలోని ఎస్‌వీ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం మైనార్టీ, దళిత, విద్యార్థి, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ అధ్యక్షతన సోమవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందా కృష్ణమాదిగ మాట్లాడుతూ ఆరో తరగతి చదువుతున్న తౌషిక్ మృతి పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. కుమారుడి మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని పోరాడిన తల్లి మౌలాబీ కూడా ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు దశలవారీగా పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే ఛలో అమరావతి చేపడతామని తెలిపారు. సమావేశంలో వివిధ ప్రజా, మైనార్టీ, దళిత, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోటపాడులో ప్రజా సమస్యల



పరిష్కార వేదిక

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, అక్టోబర్ 5)
మండలంలోని కోటపాడు గ్రామంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రత్యేక అధికారి పి నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా తాసిల్దార్ వి పుల్లారావు మాట్లాడుతూ పీజీ ఆర్ఎస్ వినతుల అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని తెలిపారు. పది సమస్యలపై స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ బాబు ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

6న విజయవాడలో మహాధర్నాను జయప్రదం చేయాలి

కులవివక్షకు వ్యతిరేకంగా ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలి
మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించిన ప్రజా సంఘాల నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)
కులవివక్షకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం అక్టోబర్ 6న విజయవాడ ధర్నాచౌక్‌లో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలను ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ. దేశంలో స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా కుల వివక్ష, అంటరానితనం, సామాజిక అసమానతలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులు, గిరిజనులు, పేదలు ఎదుర్కొంటున్న వివక్షకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూమి, ఉపాధి, విద్య, నివాసం, సామాజిక గౌరవం వంటి అంశాల్లో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురామ్ మాట్లాడుతూ కుల వివక్ష నిర్మూలనకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితవాడల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు సామాజిక వివక్షకు స్వస్తి పలకాలని కోరారు. కుల వివక్షకు వ్యతిరేకంగా జరిగే మహాధర్నాకు దళితులు, గిరిజనులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, కౌలు రైతులు, కార్మికులు, యువత పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 6న ఉదయం 10.30 గంటలకు విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వివ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి బాలకోటయ్య, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నెరుసుల మాలతి, కంకణాల రమాదేవి, జీఎంపీ జిల్లా కార్యదర్శి టి తిరుపతిరావు, రైతు సంఘం జిల్లా నాయకులు శ్రీకాంత్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.వి. పిచ్చయ్య, ఆవాజ్ జిల్లా నాయకులు సయ్యద్ హుస్సేన్‌లితదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరిస్తేనే సురక్షిత ప్రయాణం

డిఎస్పీ నిమ్మగడ్డ సత్యనారాయణ

రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 5)
రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారుల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు కంభం ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం హెల్మెట్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కాపురం డీఎస్పీ నిమ్మగడ్డ సత్యనారాయణ, కంభం సీఐ కే మల్లికార్జున, ఎస్ఐ ఏ శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్‌ను ధరించి, హెల్మెట్ పట్టీని సరిగ్గా బిగించుకోవాలని సూచించారు. వాహనాలను వేగంగా నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణించాలని తెలిపారు. అజాగ్రత్త, అతివేగం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాహనం నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వాహనదారులకు సూచించారు. హెల్మెట్ కేవలం జరిమానా నుంచి తప్పించుకోవడానికి కాదు, ప్రాణాలను కాపాడుకోవడానికి అని పోలీసులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కంభం సీఐ మల్లికార్జున, ఎస్ఐ శివకృష్ణారెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డ్వాక్రా ఉత్పత్తుల విక్రయాల కేంద్రం డ్వాక్రా బజార్‌లో అగ్నిప్రమాదం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 5)
ఒంగోలు నగరంలోని డ్వాక్రా ఉత్పత్తుల విక్రయాల కేంద్రం డ్వాక్రా బజార్‌లో సోమవారం వేకువజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. డ్వాక్రా బజార్‌లోని పేపర్ ప్లేట్ల తయారీ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో దుకాణంలోని పేపర్ ప్లేట్ల తయారీ సామగ్రి, ఇతర వస్తువులు దగ్ధమై సుమారు రూ.5 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు దుకాణ నిర్వాహకులు తెలిపారు. విద్యుత్ సర్క్యూట్‌లో ఏర్పడిన లోపం కారణంగానే అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఒంగోలు వన్‌టౌన్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





గిరిజన యువతకు శిక్షణతో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ భీమా నాయక్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 5)
మాచర్ల నియోజకవర్గంలో గిరిజన జనాభా అధికంగా ఉన్నందున, చదువుకున్న గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు పొందేలా సహకరించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆంధ్రప్రదేశ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భీమా నాయక్ కోరారు. పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఎస్పీ ని ఆర్ భీమా నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో గిరిజన యువతలో అనేక మంది విద్యావంతులు ఉన్నప్పటికీ, సరైన మార్గదర్శకత్వం, శిక్షణ లేక ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోలేకపోతున్నారని తెలిపారు. పోలీస్ ఉద్యోగాలతో పాటు ఆర్మీ, సీఆర్‌పీఎఫ్ తదితర కేంద్ర ప్రభుత్వ రక్షణ విభాగాల ఉద్యోగాలకు సిద్ధమయ్యే యువతకు తగిన శిక్షణ, స్టడీ మెటీరియల్ అందించి ప్రోత్సహించాలని ఎస్పీని కోరారు.దీనిపై ఎస్పీ ఆర్. భీమా నాయక్ సానుకూలంగా స్పందిస్తూ గిరిజన యువత అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని భరోసా ఇచ్చారు. గిరిజన యువతలో ప్రతిభను వెలికితీసి, వారికి మెరుగైన భవిష్యత్తు అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. గిరిజన యువతకు భరోసా కల్పించేలా స్పందించిన ఎస్పీకి భీమా నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు వాంకడావత్ రవి నాయక్, జిల్లా జాయింట్ సెక్రటరీ మూడవత్ కోటియా నాయక్, రమావత్ రాజ్‌కుమార్ నాయక్, వడిత్య శరత్ బాబు నాయక్,తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉప్పుటూరులో ప్రపంచ మెనింజైటిస్ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 5)
ప్రపంచ మెనింజైటిస్ దినోత్సవం సందర్భంగా ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వ హోమియో వైద్యాధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్ అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ మెనింజైటిస్ అనేది మెదడు మరియు వెన్నుపామును కప్పి ఉండే రక్షిత పొరల వాపు వ్యాధి అని, ఇది బ్యాక్టీరియా, వైరస్ల ఇన్ఫెక్షన్ కారణంగా సోకుతుందని, తీవ్రమైన తలనొప్పి, గందరగోళం, వెలుతురు చూడలేకపోవడం, వాంతులు, తీవ్రమైన జ్వరంతో పాటు మెడ బిగించుకొని పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే మెనింజైటిస్ అయ్యే అవకాశం ఉందని, వెంటనే వైద్యుని సంప్రదించాలని, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా మెనింజైటిస్ను అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకురాలు కే నాగరాజా, వైద్యశాలకు వచ్చిన రోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిడిపి ఝాన్సీ పనితీరు బేష్..

అభినందించిన ఎమ్మెల్యే

(షణ్ముఖ వెలుగు, చీరాల, అక్టోబర్ 5)
ఈపురుపాలెం లోని అంగన్వాడీ కేంద్రం నందు సోమవారం సిడిపిఓ ఝాన్సీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్, అంగన్వాడి ఉత్సవం కార్యక్రమాన్ని అత్యంత ఆర్భాటంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారికి సిడిపిఓ ఝాన్సీ, అంగన్వాడీ బృందం ఘనంగా స్వాగతించి సత్కరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని స్టాల్స్ ను ఎమ్మెల్యే కొండయ్య పరిశీలించారు. కేంద్రంలోని చిన్నారులతో ఎమ్మెల్యే కొండయ్య కొద్దిసేపు ముచ్చటించారు. అంగన్వాడి సిడిపిఓ ఝాన్సీ ఏర్పాటుచేసిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు పట్ల ఎమ్మెల్యే ముగ్ధుడయ్యాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పనితీరు బాగుందని సిడిపిఓ ఝాన్సీ కితాబు ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిన్నారులకు మంచి పౌష్టికి ఆహారాన్ని అందిస్తున్నాయని ఆయన కొనియాడారు. అంగన్వాడి కేంద్రాలు బలోపేతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నాడని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





